


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 217, పేజీలు - 08
మంగళవారం, జనవరి 20, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## బీజేపీకి కొత్త రథ సారథి

**- జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఏకగ్రీవం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో సంస్థాగత నాయకత్వంలో కీలక మార్పు చోటు చేసుకుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడి కోసం సోమవారం జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఒకటే నామినేషన్ దాఖలు కావడంతో నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా నిలిచారు నితిన్ నబిన్. జేపీ నడ్డా తర్వాత 45 ఏళ్ల

2లో..

## మేడారంలో పైలాన్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

**- వనదేవతలకు మనవడితో కలిసి నిలువెత్తు బంగారం సమర్పణ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు పునఃప్రారంభించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ఆదివాసీలు గిరిజన సంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క-సారలమ్మలకు సారె సమర్పించారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి తన మనవడు రేయాన్ష్?తో కలిసి తులాభారం వేసుకుని సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా వనదేవతలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మేడారంలో పైలాన్?ను



ఆవిష్కరించారు. ఇక, గద్దెల ప్రాంగణంలో మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు, మంత్రులకు దేవతల ప్రసాదం, చీరె సారె బహుకరించారు.

ఇక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 251 కోట్లతో మేడారంలో

2లో..

## యూఏఈ అధ్యక్షుడి కోసం మోడీ ప్రోటోకాల్ బ్రేక్

**- భారత్‌కు చేరుకున్న యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్**
**- విమానాశ్రయానికి వెళ్లి స్వయంగా స్వాగతించిన ప్రధాని మోదీ**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశాధినేత షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ సోమవారం దాదాపు రెండు గంటల పర్యటన కోసం ఢిల్లీకి వచ్చారు. దీంతో మన ప్రధానమంత్రి మోడీ ప్రోటోకాల్?ను పక్కనపెట్టి విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు హృదయపూర్వక ఆలింగనం చేసుకున్నారు. భారతదేశం-యుఏఈ మధ్య సంబంధాలను ఇది మరోసారి గుర్తుచేసింది. ఇది కేవలం రెండు గంటల టూరే అయినా దౌత్యపరంగా భారత్ కు కీలకమైంది. రక్షణ, వాణిజ్యం, ఇంధనం మరియు ప్రాంతీయ భద్రతలో రెండు దేశాల మధ్య సహకారం విస్తరిస్తున్న నేపథ్యంలో యూఏఈ అధ్యక్షుడి పర్యటన

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**- హరీష్ రావుకు సిట్ నోటీసులు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం బీఆరచవతీతీచస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు నోటీసులు జారీ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నేడు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు



2లో..

## హీరో విజయ్ సీబీఐ విచారణ పూర్తి

**- 5 గంటలకు పైగా ప్రశ్నించిన సీబీఐ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తమిళనాడు వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్?ను కరూర్ తొక్కిసలాట కేసులో సీబీఐ రెండోసారి విచారించింది. సోమవారం ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ దాదాపు ఐదున్నర గంటల పాటు సాగింది. ఈ కేసు దర్యాప్తులో ఇది కీలక దశగా భావిస్తున్నారు. గతేడాది సెప్టెంబర్ 27న కరూర్?లో విజయ్ నిర్వహించిన

2లో..

## ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి

- ఎన్నారైలకు చంద్రబాబు పిలుపు
- జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరాతో సీఎం చంద్రబాబు భేటీ
- ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎన్నారైలు ఎదగాలని పిలుపు
- ఎన్నారైల కోసం రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఒకప్పుడు దావోస్‌లో భారతీయులే అరుదుగా కనిపించేవారని, ఇప్పుడు మాత్రం 20 దేశాల నుంచి వచ్చిన తెలుగు వారితో ఇది విజయవాడ, తిరుపతి లాంటి వాతావరణాన్ని తలపిస్తోందని వ్యాఖ్యానించారు సీఎం చంద్రాబాబు. దావోస్ పర్యటనలో భాగంగా జ్యూరిచ్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్? అభివృద్ధిపై స్పష్టమైన దిశను చూపించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఇది తెలుగు సమాజం ప్రపంచవ్యాప్తంగా సాధించిన ఎదుగుదలకు నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్?లో భారీ పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని చంద్రబాబు వెల్లడించారు. ఆర్సెలార్ మిట్టల్ సంస్థ రూ.1 లక్ష కోట్ల పెట్టుబడితో

2లో..

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీం కోర్టు నోటీసులు

**- పార్టీ ఫిరాయింపుల కేసులో ట్విస్ట్**
**- సుప్రీం కోర్టులో బీజేపీ నేత పిటిషన్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశం గత కొంత కాలంగా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు ఊరటనిచ్చారు. బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చారు. వారంతా కేవలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రిని కలిశారని సాంకేతికంగా వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పీకర్ తీర్పులో చెప్పారు. అయితే మిగతా ముగ్గురిపై చర్యలు తీసుకోలేదని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

2లో..

## 'సోలార్ మోడల్ విలేజ్' తో సామాన్య కుటుంబాలకు అదనపు ఆదాయం

**- ఒక్కో కుటుంబానికి రూ.14 వేలు బెనిఫిట్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలికింది. ప్రజలను కేవలం విద్యుత్ వినియోగదారులుగానే కాకుండా విద్యుత్ ఉత్పత్తిదారులుగా మార్చే లక్ష్యంతో 'సోలార్ మోడల్ విలేజ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇల్లు ఒక చిన్న విద్యుత్ కేంద్రంగా మారి.. కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వనుంది.

ఈ పథకం యొక్క అతిపెద్ద ఆకర్షణ ఏమిటంటే ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానళ్ల ద్వారా తయారయ్యే విద్యుత్తును వాడుకున్న తర్వాత మిగిలిన దానిని ప్రభుత్వానికి అమ్ముకోవచ్చు. ఒక సాధారణ కుటుంబం తమ ఇంటి అవసరాలకు పోను, సంవత్సరానికి సుమారు 1,086

2లో..

## ప్రవాస తెలుగు వారంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు కావాలి

**- జ్యూరిచ్‌లో లోకేష్ పిలుపు**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** అభివృద్ధి అంటేనే చంద్రబాబు నాయుడు అని, ఆయన విజన్ సాధన కోసం తామంతా అహర్నిశలు కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా జ్యూరిచ్?లో నిర్వహించిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 దేశాల నుంచి తరలివచ్చిన తెలుగు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్న ప్రవాసులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

**పెట్టుబడుల్లో ఏపీ నంబర్ వన్ - 23.50 లక్షల కోట్ల ఎంవోయూలు**

గత 18 నెలల

2లో..



## మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన కాంగ్రెస్

**- ఏ మంత్రి ఎక్కడికంటే.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి సమయం ఆసన్నమైంది.

మేడారం వేదికగా జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో పాలనా యంత్రాంగం ఒక్కసారిగా పరుగులు తీస్తోంది. మరో మూడు రోజుల్లోనే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సంకేతాలు వెలువడటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

3లో..

## తెలంగాణ రాజకీయాల్లోకి ప్రశాంత్ కిషోర్

- కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ వ్యూహకర్త ఆయనే.?
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
-తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం

**హైదరాబాద్,** (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే)



2లో..

## తెలంగాణ రాజకీయాల్లోకి ప్రశాంత్ కిషోర్

ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకే కొత్త పార్టీ అవసరమని కవిత బలంగా వాదిస్తున్నారు. తన సారథ్యంలోని 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీలు, బీసీలు, యువత తనతో కలిసి రావాలని, తన 'తెలంగాణ సెక్యులర్ పార్టీ'కి మద్దతివ్వాలని పిలుపునిస్తున్నారు.గతంలో ఏపీలో వైఎస్ జగన్‌కు, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు కవితతో జతకట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు కవిత క్షేత్రస్థాయి సన్నాహాలు, మరోవైపు పీకే వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో త్వరలోనే కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త రాజకీయ ప్రయోగం తెలంగాణలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి

## బీజేపీకి కొత్త రథ సారది

వయసున్న నితిన్ నబిన్ బీజేపీ పగ్గాలు చేపట్టనున్నారు. కాగా, నితిన్ ప్రస్తుతం బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్?గా ఉన్నారు. బీజేపీకి 12వ జాతీయ అధ్యక్షుడిగా జనవరి 20న నితిన్ నిబన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ఎన్నిక కోసం జనవరి 18న నోటిఫికేషన్ విడుదల చేయగా, సోమవారం నితిన్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ పదవి కోసం ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది.

### ఎవరీ నితిన్ నబిన్. బాల్యం, విద్యాభ్యాసం..

నితిన్ నబిన్ 1980 మే 23న జార్ఖండ్?లోని రాంచీలో జన్మించారు. ఆయన తండ్రి నబిన్ కిశోర్ ప్రసాద్ సిన్హా, తల్లి మీరా సిన్హా. కిశోర్ సిన్హా సీనియర్ బీజేపీ నాయకుడు. ఆయన పాట్నా వెస్ట్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు బీహార్ శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. కాగా, నితిన్ నబిన్ 1996లో పాట్నాలోని సెయింట్ మైఖేల్స్ హై స్కూల్ నుంచి పదో తరగతి పరీక్షలో పాసయ్యారు. ఆ తర్వాత ఢిల్లీలోని సీఎస్?కేఎం పబ్లిక్ స్కూల్? నుంచి 1998లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు.

### పెళ్లి, రాజకీయ అరంగేట్రం..

నితిన్ నబిన్ దీప్?మాలా శ్రీవాస్తవను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇదిలా ఉండగా నితిన్ నబిన్ రాజకీయ ప్రస్థానం 2006 ప్రారంభమైంది. పాట్నా వెస్ట్? నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో గెలిచి రాజకీయాల్లోకి ప్రవేశించారు నితిన్. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఆయన బాంకిపూర్?కు మారారు. అప్పటి నుంచి 2010, 2015, 2020, 2025 అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ తన కంచుకోటను కాపాడుకున్నారు.

### ప్రభుత్వంలో కీలక పదవులు..

నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వంలో కూడా నితిన్ నబిన్ కీలక పదవుల్లో పనిచేశారు. 2021 ఫిబ్రవరి నుంచి 2022 ఆగస్టు వరకు రహదారుల నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. 2025 ఫిబ్రవరి నుంచి 2025 డిసెంబర్ వరకు తిరిగి అదే శాఖ బాధ్యతలను చేపట్టారు. ఇక 2024 మార్చి 2025 ఫిబ్రవరి మధ్య.. ఆయన పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖతో పాటు న్యాయ మంత్రిత్వ శాఖను కూడా నిర్వహించారు. ఆయన మంత్రిగా ఉన్న కాలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ గృహనిర్మాణ కార్యక్రమాలు, సంక్షేమ చర్యలపై దృష్టి సారించారు.

### బీజేపీలో చురుగ్గా పని చేసిన నితన్ నబిన్..

బీజేపీ యువ విభాగం నుంచి వచ్చిన నబిన్, సంస్థాగతంగా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. గతంలో నితిన్ బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్?లో జరిగిన జాతీయ ఐక్యతా యాత్ర, 1965 యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరులకు నివాళులర్పిస్తూ గౌహతి నుంచి తవాంగ్ వరకు నిర్వహించిన పాదయాత్ర సహా అనేక పార్టీ ప్రచార కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.మరోవైపు, బీజేపీ సిక్కిం ఇంచార్జిగా, ఛత్తీస్?గఢ్ కో- ఇంచార్జిగా నితిన్ నబిన్ పనిచేశారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. 2025 డిసెంబర్?లో బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఆయన్ను పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నియమించింది.

## మేడారంలో పైలాన్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభించగా ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం సాయంత్రం మేడారం పర్యటనకు విచ్చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి బస్సులో జంపన్న వాగు సర్కిల్ వరకు ప్రయాణించి, జాతరకు వచ్చే లక్షలాది భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.జాతరకు సంబంధించి పోలీస్ కమాండ్ కంట్రోల్?లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల వినియోగాన్ని ఆయన పర్యవేక్షించారు. అక్కడే భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో వాటి పనితీరును పోలీసు ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.దాదాపు వెయ్యేళ్ల వీరగాథ, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రాతి ప్రాకారాలు, శిలాతోరణాలతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మేడారం వనదేవతల గద్దెల ప్రాంగణ పునరుద్ధరణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మూలవాసులైన కోయ తెగల ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ప్రాంగణాన్ని కూడా పరిశీలించారు.అనంతరం ఆదివారం రాత్రి మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో హైదరాబాద్? వెలుపల కేబినెట్ సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. ఆ తర్వాత సమ్మక్క – సారలమ్మ మహాజాతర సందర్భంగా మేడారంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎంపీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ సమ్మక్క – సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం భక్తులు, పర్యాటకులు సందర్శించే విధంగా మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. "ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రక సత్యం మేడారం మహోత్సవం. గుడి లేని తల్లులను గుండెనిండా నింపుకుని జరుపుకునే అతిపెద్ద మేడారం జాతర కోసం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిగా సంతృప్తినిచ్చాయి. 2023 ఫిబ్రవరి 6వ తేదీన ఈ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని చెప్పాం. ఇచ్చిన మాట ప్రకారం సమ్మక్క, సారలమ్మ ఆలయాన్ని కుంభమేళాను తలపించే విధంగా, ఆదివాసీలనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకర్షించేలా తీర్చిదిద్దాం. ఇది ఒక అరుదైన సందర్భం. అద్భుతమైన సన్నివేశం. వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలని చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. జాతర ప్రారంభమయ్యే జనవరి 28 నాటికి పూర్తి చేయాలని చెప్పాను" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## విషాదం నుంచి విజయం వైపు

### కలెక్టర్ సహాయంతో చదువులో ముందుకు లక్ష్మీ ప్రసన్న...

**చాగలమర్రి** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి లక్ష్మి ప్రసన్న కుటుంబం 2024లో మట్టి మిద్దె కూలి ఘోర విషాదాన్ని ఎదుర్కొంది. ఈ ఘటనలో ఆమె తన కుటుంబాన్ని కోల్పోయింది.ఆ సమయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ "నీ చదువు ఖర్చులు నేను చూసుకుంటాను" అని మాట ఇచ్చారు.ఆ మాట నిలబెట్టుకుంటూ, ఈ రోజు లక్ష్మి ప్రసన్న ఇంటర్ మొదటి సంవత్సరం ఫీజుకు సంబంధించిన చెక్‌ను అందజేశారు.ప్రస్తుతం ఆమె నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది.ఈ సహాయానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వేమిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డికి మరియు చిన్నవంగలి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## యూఏఈ అధ్యక్షుడి కోసం మోడీ ప్రోటోకాల్ బ్రేక్

జరుగుతోంది. దీంతో ప్రధాని మోడీ యూఏఈ అధ్యక్షుడి పర్యటనను ఉద్దేశించి ట్వీట్ కూడా చేశారు. "నా సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు హిజ్ హైనెస్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్?ను స్వాగతించడానికి విమానాశ్రయానికి వెళ్ళాను. ఆయన పర్యటన బలమైన భారతదేశం-యుఎఇ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాముఖ్యతను వివరిస్తుంది. మా చర్చల కోసం ఎదురు చూస్తున్నాను" అని మోడీ యూఏఈ అధినేతను ట్యాగ్ చేస్తూ రాశారు. ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ భారతదేశానికి అధికారిక పర్యటనలో భాగంగా వచ్చారు. ఇది యూఏఈ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన భారత్ కు రావడం ఇది మూడోసారి. గత దశాబ్దంలో ఇది ఆయన ఐదో టూర్. భారత్, యూఏఈ రాజకీయ అవగాహన, సాంస్కృతిక సంబంధాలు, పెరుగుతున్న ఆర్థిక సహకారంలో సన్నిహిత, బహుముఖ సంబంధాలకు ఇది గుర్తుగా జరిగింది. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం, స్థానిక కరెన్సీ పరిష్కార వ్యవస్థ, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం వంటి అంశాల్లో ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయి. యూఈఏ భారతదేశానికి కీలకమైన వాణిజ్య, పెట్టుబడి భాగస్వాములలో ఒకటిగా కొనసాగుతోంది.

## కావాలని అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు.

### హరీష్ రావు ఇంటికి పోలీసుల రాక

గచ్చిబౌలిలోని హరీష్ రావు నివాసానికి వెళ్లిన పోలీసులు, ఆయన ఇంట్లో లేని సమయంలో కుటుంబ సభ్యులకు ఈ నోటీసులను అందజేశారు. ఒక ప్రైవేట్ వార్తా ఛానల్ ఎండీ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే ఈ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్ర ఏ మేరకు ఉందనే కోణంలో అధికారులు ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది. గతంలోనే హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించారంటూ ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఫిర్యాదు చేయగా అప్పట్లో హైకోర్టు ఆ కేసును కొట్టివేసింది. అయితే ఇప్పుడు సిట్ అధికారులు నేరుగా నోటీసులు ఇవ్వడం గమనార్హం.

### సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు

మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్?రావు విచారణపై సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు విచారణను ఎంత కాలం కొనసాగిస్తాయని.. ఈ కేసులో ఇంకా ఏయే అంశాలు మిగిలి ఉన్నాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఇప్పటికే నిందితుడు రెండు వారాల కస్టడీకి సహకరించారని గుర్తు చేస్తూ ఇంటరాగేషన్ ప్రక్రియను త్వరగా ముగించాలని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను అత్యున్నత న్యాయస్థానం మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది.

### సిట్ దర్యాప్తు వేగం

2024 జూన్ నెల నుంచి వి.సి. సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసును లోతుగా విచారిస్తోంది. అప్పటి ఇంటెలిజెన్స్ అధికారుల పాత్రతో పాటు రాజకీయ నాయకుల ప్రమేయంపై సిట్ అనేక ఆధారాలను సేకరించింది. ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను అరెస్టు చేసి విచారించగా ఇప్పుడు రాజకీయ ప్రముఖుల వైపు దర్యాప్తు మళ్లింది. హరీష్ రావు విచారణకు హాజరైతే ఈ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ నోటీసులు ఇస్తున్నారని బీఆరచవతీతీచస్ శ్రేణులు ఆరోపిస్తుండగా చట్టప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు.

## హీరో విజయ్ సీబీఐ విచారణ పూర్తి

రాజకీయ ర్యాలీలో భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘోర దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవడంతో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో సంబంధం ఉన్న వారిని ఢిల్లీకి పిలిపించి సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. జనవరి 12న మొదటిసారి విజయ్‌ను ఆరు గంటల పాటు ప్రశ్నించారు.విచారణ సందర్భంగా, "ర్యాలీలో ట్రాఫిక్ రద్దీని గమనించారా జనాన్ని నియంత్రించడంలో ఏడు గంటల ఆలస్యం ఎందుకు జరిగింది? రద్దీ ఉన్నప్పటికీ కాన్వాయ్?ను ఎందుకు ముందుకు పోనిచ్చారు?" వంటి పలు కీలక ప్రశ్నలను అధికారులు విజయ్ ముందు ఉంచినట్లు సమాచారం. కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమివ్వగా, మరికొన్నింటికి పత్రాలు చూసి చెబుతానని, సమయం కావాలని కోరినట్లు తెలిసింది. విచారణ ముగిశాక, విజయ్?కు మళ్లీ ఎలాంటి సమన్లు జారీ చేయలేదని టీవీకే పార్టీ అడ్మినిస్ట్రేటర్ నిర్మల్ కుమార్ స్పష్టం చేశారు. విజయ్?ను అరెస్టు చేస్తారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని, దర్యాప్తునకు తాము పూర్తిగా సహకరిస్తామని ఆయన తెలిపారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఫిబ్రవరి రెండో వారంలోగా ఈ కేసు చార్జిషీట్?ను సుప్రీంకోర్టులో దాఖలు చేయడానికి సీబీఐ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీం కోర్టు నోటీసులు

సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది సుప్రీం కోర్టు.

### సమాధానం చెప్పండి.. స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించారని ఆయనపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సోమవారం (జనవరి 19) విచారణ జరిపిన జస్టిస్ సంజయ్ కరోల్ బెంచ్, ఈ అంశంలో స్పీకర్ తన సమాధానం చెప్పాలని నోటీసులు జారీ చేసింది. అంతేకాకుండా ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్‌ను ఇదే అంశంలో బీఆరచవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌తో జతచేస్తూ తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది అత్యున్నత ధర్మాసనం.జనవరి 16న కూడా ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసుపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఏడుగురికి క్లీన్ చిట్ ఇచ్చి వారి అనర్హత పిటిషన్లను కొట్టేశారు స్పీకర్. అయితే మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై స్పీకర్ ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే తామే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. రెండు వారాల్లో ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై స్పీకర్ తీసుకున్న చర్యలను తెలియజేస్తూ అఫిడవిట్ ఇవ్వాలని ఆదేశించింది.కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, సంజయ్‌ల అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇతర ఏడుగురి పిటిషన్లపై పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేకపోవడంతో స్పీకర్ వారి పిటిషన్లను కొట్టివేశారు. కాగా, స్పీకర్ తీసుకున్న నిర్ణయాలలోని లోపాలను ఈ దశలో తాము పరిశీలించలేమని కోర్టు తెలిపింది. ఏవైనా అభ్యంతరాలుంటే ప్రత్యేక న్యాయ ప్రక్రియల ద్వారా లేవనెత్తాలని న్యాయస్థానం పిటిషనర్లకు సూచించింది.

## సంక్షేమ పథకాలపై మంత్రి సంధ్యారాణి సమీక్ష

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లాలో సంక్షేమ పథకాల ప్రగతిపై మంత్రి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు.గిరిజన ప్రాంతాల్లో కార్యక్రమాల అమలుపై అధికారులకు మంత్రి సూచనలు చేశారు.అంగన్వాడీ కేంద్రాలు, పోషణ కార్యక్రమాల పనితీరును పరిశీలించిన సంధ్యారాణి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికారులకు ఆదేశించారు.క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పంటను కొనే నాధుడు లేదు

### – మాజీ మంత్రి బొత్ససత్యనారాయణ

**అమరావతి** రైతు పండించిన పంటను కొనే నాధుడు లేదని వైసిపి మాజీ మంత్రి బొత్ససత్యనారాయణ తెలిపారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్ బకాయిలు పేరుకుపోయాయని, పరిశ్రమల విషయంలో వైఎస్ఆర్ సిపి పై కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తుందని విమర్శించారు

. రియల్ ఎస్టేట్ కంపెనీలకు ప్రభుత్వ భూముల్ని ఇస్తామంటే ఊరుకోమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందాఅని ప్రశ్నించారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాటలు తప్ప పనిచేయడం లేదని బొత్స సత్యనారాయణ దుయ్యబట్టారు.

## ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి

ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటుకు తాను శంకుస్థాపన చేశానని, ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ముందుకొస్తోందని చెప్పారు. తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే పరిశ్రమలు, అలాగే తక్కువ ధరలకు విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణల వల్లే డేటా సెంటర్లు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు.

### ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్

ప్రవాసాంధ్రులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఒకరు ఉద్యోగం చేస్తూ మరొకరు వ్యాపారం ప్రారంభించండి. 'ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్?ప్రెన్యూర్' అనేది మన విధానం. ఏపీలో వ్యాపారాలకు అపార అవకాశాలున్నాయి" అని సూచించారు. ఎన్నార్టీలను ప్రోత్సహించేందుకు రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్?ను ఏర్పాటు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అవసరమైన మార్గనిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు. "గతంలో నేను విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది విమర్శించారు. కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అని ధీమా వ్యక్తం చేశారు. లోకేశ్, రామ్మోహన్ నాయుడు వంటి యువతకు ప్రభుత్వంలో, పార్టీలో ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

### 20 లక్షల ఉద్యోగాలు

ప్రస్తుతం వివిధ అంతర్జాతీయ, దేశీయ సంస్థలతో మొత్తం రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులపై చర్చలు జరుగుతున్నాయని, ఇవి కార్యరూపం దాలిస్తే దాదాపు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా విభజించి సమతుల్య అభివృద్ధి సాధించే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి వెళ్లి విదేశాల్లో స్థిరపడిన తెలుగు వారి గ్రామాల్లో ఉన్న కుటుంబాల అభివృద్ధి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

### డ్రోన్ ఆపరేషన్లు..

ప్రపంచంలో అతి చిన్న దేశమైన లైచెన్ స్టెయిన్ అత్యంత సంపన్న దేశంగా ఎదగడానికి కారణం టెక్నాలజీని అందిపుచ్చుకోవడమేనని చంద్రబాబు గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్?లో క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలను విస్తృతంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రోన్ల ద్వారా ప్రజలకు, వ్యవసాయం, వైద్య రంగాలకు సేవలు అందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, డ్రోన్ ఆపరేషన్లకు అనుమతుల బాధ్యతను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

### అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి

రాష్ట్రం ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని చంద్రబాబు చెప్పారు. 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నామని, ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని వివరించారు. నీటి భద్రతకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుతం ఏపీ రిజర్వాయర్లలో 958 టీఎంసీల నీళ్లు ఉన్నాయని తెలిపారు. ఏఐకి ప్రపంచంలో చిరునామాగా భారతీయులు, ముఖ్యంగా తెలుగు వాళ్లే నిలుస్తున్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు తమ జ్ఞానం, నైపుణ్యాలతో రాష్ట్రాభివృద్ధికి భాగస్వాములవ్వాలని, ఆంధ్రప్రదేశ్?ను టెక్నాలజీ, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## 'సోలార్ మోడల్ విలేజ్' తో సామాన్య కుటుంబాలకు అదనపు ఆదాయం

యూనిట్ల అదనపు విద్యుత్తును ఉత్పత్తి చేయగలదని అంచనా. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం (యూనిట్?కు రూ.2.57) ఈ అదనపు విద్యుత్తును విద్యుత్ సంస్థలకు విక్రయించడం ద్వారా ప్రతి కుటుంబం ఏడాదికి రూ. 4,000 నుంచి రూ. 5,000 వరకు నేరుగా ఆదాయం పొందవచ్చు. ఆదాయంతో పాటు, నెలకు వచ్చే కరెంటు బిల్లు పూర్తిగా తప్పుతుంది. దీనివల్ల సంవత్సరానికి మరో రూ. 14,000 వరకు ఆదా అవుతుంది. అంటే ఆదాయం.. ఆదా కలిపి ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడనుంది.

### పైలట్ ప్రాజెక్టుగా 81 గ్రామాలు..

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 81 గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. దీని కోసం ప్రభుత్వం రూ. 1,380 కోట్లు వెచ్చిస్తోంది. ఇందులో భాగంగా బోనకల్లు మండలంలోని 22 గ్రామాలను పూర్తిస్థాయిలో సోలార్ గ్రామాలుగా మారుస్తున్నారు. రావినూతల గ్రామం ఒక్కదానికే రూ. 24 కోట్లు కేటాయించారు. కొడంగల్ నియోజకవర్గంలో కూడా ఈ ప్రాజెక్టు ముమ్మరంగా సాగుతోంది. వ్యవసాయ రంగానికి ఈ పథకం వరప్రసాదంగా మారనుంది. రైతులు తమ పొలాల్లోని పంపుసెట్లకు సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకోవచ్చు. దీని వల్ల పగటిపూట నిరంతరాయంగా ఉచిత సోలార్ విద్యుత్ అందుతుంది. పంటలు లేని సమయంలో లేదా మోటార్లు వాడని రోజుల్లో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గ్రిడ్?కు అనుసంధానించి ఆదాయం పొందవచ్చు. సోలార్ ప్యానళ్ల కింద ఏర్పాటు చేసే షెడ్లను పశువుల పాకగా లేదా వ్యవసాయ పనిముట్ల గదిగా వాడుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు.. ఇతర ప్రభుత్వ భవనాలపై కూడా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇది పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా స్వచ్ఛ ఇంధన ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతుంది. మహిళలు ఈ పథకాన్ని అందిపుచ్చుకుని విద్యుత్ పొదుపు ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని పిల్లల చదువులు, ఆరోగ్య అవసరాలకు వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

## ప్రవాస తెలుగు వారంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు కావాలి

కాలంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల స్వర్గధామంగా మారిందని లోకేష్ గర్వంగా ప్రకటించారు. ఈ స్వల్ప కాలంలోనే రూ. 23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా సుమారు 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం వాటాతో ఏపీ ఇవాళ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న అంతర్జాతీయ నమ్మకమే కారణమని ఆయన స్పష్టం చేశారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు.

### టీం-11 పై నిప్పులు - బ్రాండ్ సీబీఎన్' ప్రత్యేకత

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్న టీం-11 తీరుపై లోకేష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీకి ఉన్న ఎమ్మెల్యేలను ఆయన ఇలా సెటైరిక్ గా చెప్పారు. ఇన్వెస్టర్లు ఏపీకి రావద్దంటూ ఈ-మెయిల్స్ పంపే స్థాయికి వారు దిగజారారని విమర్శించారు. టీం-11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా అని ప్రశ్నించారు. కేవలం బాబాయ్ హత్య, తల్లి-చెల్లిని గెంటేయడం వంటి నెగటివ్ క్రెడిట్లే వారి ఖాతాలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. మరోవైపు, తమ కేబినెట్ లో యువ మంత్రులంతా మిస్సైల్స్ లాంటి వారని, తమకు చంద్రబాబు నాయుడు జీపీఎస్ లాగా దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు.

### అభివృద్ధి-సంక్షేమం జోడెద్దుల బండి

ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగుతున్నాయని లోకేష్ వివరించారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్?తో పాటు, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ వల్ల పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. విశాఖ రైల్వే జోన్, ఉక్కు పరిశ్రమ పరిరక్షణ, పోలవరం పనులు, అమరావతి నిర్మాణం వంటివి పరుగులు పెడుతున్నాయని చెప్పారు. అభివృద్ధి కొనసాగాలంటే ప్రభుత్వ కొనసాగింపు అత్యవసరమని, కనీసం 15 ఏళ్ల పాటు ఇదే పాలన ఉండాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించినట్లుగానే తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

### వికేంద్రీకరణ - వినూత్న అభివృద్ధి నమూనా

రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రధాన అజెండా అని లోకేష్ స్పష్టం చేశారు. ప్రతి జిల్లాను ఒక ప్రత్యేక హబ్?గా మారుస్తున్నామన్నారు. చిత్తూరు-కడపను ఎలక్ట్రానిక్స్ హబ్?గా, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్?గా, అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ప్రవాస తెలుగు వారంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఉండాలని, తమ కంపెనీల విస్తరణకు ఏపీని ఎంచుకోవాలని కోరారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారికి ఏ కష్టం వచ్చినా ఏపీఎనచవతీతీచర్టీ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రజాప్రశ్న



### రాజ్యసభలో33 ఏళ్లుగా
# పెండింగులో ఉన్న బిల్

**న్యూ ఢిల్లీ** రాజ్యసభలో ప్రస్తుతం 19 బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. ఇందులో ఓ బిల్లు 1992 నుంచి అంటే దాదాపు 33 ఏళ్లుగా పెండింగులో ఉంది. ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది. ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరిచారు. ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉంటే ఎంపీని లేదా ఎమ్మెల్యేని అనర్హులుగా ప్రకటించాలని ఆ బిల్లులో ప్రతిపాదించారు. 1997 నాటి ఢిల్లీ అద్దెల (సవరణ) బిల్లు కూడా సుదీర్ఘకాలంగా పెండింగులోనే ఉంది. ఈ బిల్లుపై పలు భాగస్వామ్య పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో ముందుకు కదల్లేదు. నాణ్యమైన విత్తనాల అమ్మకం, వీటి ఎగుమతి, దిగుమతులకు సంబంధిన సీడ్స్ బిల్లు 2004 నుంచి పెండింగులోనే ఉంది. అంతర్రాష్ట్ర వలస కార్మికులకు సంబంధించిన ఓ బిల్లు 2011 నుంచి ఆమోదానికి నోచుకోలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దీనిని ప్రవేశపెట్టారు. వీటితోపాటు భవన నిర్మాణ కార్మికుల బిల్లు, ఉపాధి కల్పన కార్యాలయాల బిల్లు సహా పలు బిల్లులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. లోక్‌సభ రద్దైనప్పుడు పెండింగ్ బిల్లుల గడువు తీరిపోతుంది. వాటిని మళ్లీ ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కానీ రాజ్యసభ శాశ్వత సభ కాబట్టి ఎప్పటికీ రద్దు కాదు. బిల్లులు సజీవంగా ఉంటాయి.

# సిద్దిపేట జిల్లా కేంద్రంలో దారుణం
### - భార్య గొంతు కోసి కూతురును రోకలి బండతో దాడి చేసి భర్త ఆత్మహత్యాయత్నం

**సిద్దిపేట్** సిద్దిపేట జిల్లా కేంద్రంలో దారుణం జరిగింది. భర్త తన భార్య గొంతు కోసి కూతురును రోకలి బండతో దాడి చేసి అతడు ఆత్మహత్యాయత్నం చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదర్శనగర్‌లో ఎల్లయ్య, శ్రీలత(40) అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఒక కుమార్తె ఉంది. గత కొన్ని రోజుల దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఘర్షణలు తారాస్థాయికి చేరుకోవడంతో భర కత్తి తీసుకొని భార్య గొంతు కోశాడు. అనంతరం కుమార్తెను రోకలి బండతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతుకోసుకున్నాడు. ఇంట్లో నుంచి అరుపులు కేకలు వినపడడంతో వెంటనే ముగ్గురిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే భార్య మృతి చెందగా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# డ్రైవింగ్ చేస్తుండగా ఫిట్స్..
### - పొలాల్లోకి దూసుకెళ్లి ఆర్టీసీ బస్సు బోల్తా - విజయనగరంలో ఘటన

**విజయనగరం,** విజయనగరం జిల్లా గరివిడి మండలం అప్పన్నవలస గ్రామ సమీపంలో సోమవారం ఒక పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. రాజాం నుండి విజయనగరం వెళ్తున్న ఈ బస్సు ప్రయాణిస్తుండగా, ఒక్కసారిగా డ్రైవర్ అప్పల గురువులుకు ఒక్కసారిగా ఫిట్స్ (మూర్ఛ) వచ్చింది. దీనితో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు వేగంగా దూసుకెళ్లి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లో బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో డ్రైవర్, కండక్టర్‌తో కలిపి మొత్తం 87 మంది ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. బస్సు బోల్తా పడిన ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరికొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ అప్పల గురువులును హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన ఇంకా అపస్మారక స్థితిలోనే ఉన్నారు. సమాచారం అందుకున్న చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, గరివిడి ఎస్సై లోకేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

గాయపడిన వారిని అంబులెన్స్‌ల ద్వారా చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. సంక్రాంతి సంబరాలు ముగించుకుని సొంతూళ్ల నుంచి లక్షలాది మంది తిరిగి భాగ్యనగరానికి వస్తుండటంతో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–65)పై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని చిల్లకల్లు, జగ్గయ్యపేట మరియు తెలంగాణలోని కోదాడ, సూర్యాపేట, నార్కెట్‌పల్లి సమీపంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది.

వందలాది వాహనాలు రోడ్లపై నిలిచిపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. టోల్ ప్లాజాల వద్ద పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. పంతంగి, కొర్లపాటి, చిల్లకల్లు టోల్ గేట్ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర క్యూలో నిలిచిపోయాయి. ఫాస్టాగ్ (ఈయాజీణ) ఉన్నప్పటికీ వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండటంతో టోల్ దాటడానికి 20 నుంచి 30 నిమిషాల సమయం పడుతోంది. ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు పోలీసులు అదనపు సిబ్బందిని రంగంలోకి దించారు. రద్దీని బట్టి కొన్ని చోట్ల టోల్ గేట్ల వద్ద బారికేడ్లను తొలగించి వాహనాలను పంపిస్తున్నారు. హైదరాబాద్ శివారులోని ఎల్బీ నగర్, హయత్‌నగర్ ప్రాంతాల్లో కూడా వాహనాల తాకిడి పెరగడంతో హైదరాబాద్ ప్రవేశం నెమ్మదిగా సాగుతోంది.

# జిమ్‌కు వెళ్లకుండానే తగ్గిన అమీర్

**ముంబై,** బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ ఇటీవల తన లుక్స్ మార్చుకుని వార్తల్లో నిలిచారు. ఎప్పుడూ లేనంతగా ఫిట్‌గా కనిపిస్తున్నారు. అందుకే ఇప్పుడు అందరి దృష్టి ఈ మిస్టర్ పర్?ఫెక్ట్ మీద పడింది. అయితే అమీర్?ఖాన్ జిమ్?కి వెళ్లకుండానే బరువు తగ్గానని చెప్పడంతో ఎలా ప్రశ్న అందరిలోనూ మొదలైంది. ఇంతకీ అమీర్ ఫాలో అయిన వెయిట్?లాస్ మంత్రా ఏంటో చూసేద్దాం. బరువు తగ్గడానికి ప్రత్యేక ప్రణాళిక అవసరంలేదని అమీర్ వివరించాడు. ఆరోగ్య కారణాల దృష్ట్యా తన డైట్ మార్చుకున్నాని.. దాని ఫలితాలు స్పష్టంగా కనిపించాయని చెప్పాడు. ఈ మార్పు అతనికి కూడా ఆశ్చర్యం కలిగించిందని అన్నాడు. బాలీవుడ్ హంగామాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్ మాట్లాడుతూ.. తన కొత్త ఆహారం తనకు అద్భుతంగా పనిచేస్తోందని అన్నారు. ఇదంతా ఎటువంటి అదనపు ప్రయత్నం లేకుండానే జరిగిందని.. బరువు సహజంగా తగ్గడం ప్రారంభించిందని వివరించారు. తనకి మైగ్రేన్ ఎక్కువగా, తరచుగా రావడంతో ఫుడ్ విషయంలో మార్పులు చేయాలనుకున్నాడట అమీర్. దానిలో భాగంగా.. యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ ప్రారంభించినట్లు తెలిపాడు. ఇది బరువు తగ్గడానికి దారితీయడమే కాకుండా తలనొప్పిని కూడా బాగా తగ్గించిందని పేర్కొన్నాడు.

**నిపుణులు ఏమంటున్నారంటే..** యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్‌లో శరీరంలోని అంతర్గత వాపును తగ్గించే ఆహారాలు ఉంటాయని డైటీషియన్లు చెప్తున్నారు. ఇందులో డార్క్ చాక్లెట్, కొవ్వు చేపలు, చెర్రీస్, బ్రోకలీ, గ్రీన్ టీ వంటి ఆహారాలు ఉంటాయి. ఈ ఆహారాలు జీవక్రియను మెరుగుపరుస్తాయి. శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడతాయి. పుట్టగొడుగులు, ద్రాక్ష, అవకాడోలు, టమోటాలు, బెర్రీలు కూడా ఈ ఆహారంలో భాగమే. ఈ ఆహారాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఆకలిని దూరం చేస్తాయి. అంతేకాకుండా శరీరాన్ని తేలికగా చేస్తాయి. అందుకే క్రాష్ డైట్‌లు లేదా జిమ్?కు వెళ్లకుండా సహజంగా బాడీ డీటాక్స్ అయి.. బరువు తగ్గడం క్రమంగా జరుగుతుందని చెప్తున్నారు. ఈ ఆహార మార్పు వల్ల అంటే యాంటీ ఇన్?ఫ్లమేటరీ డైట్?వల్ల అమీర్?ఖాన్ రెండు ప్రయోజనాలు పొందాడు. మైగ్రేన్ తగ్గించుకోవడానికి ఈ డైట్ స్టార్ట్ చేసి.. తీవ్రమైన తలనొప్పితో పాటు బరువు గణనీయంగా తగ్గించుకున్నట్లు అమీర్ తెలిపాడు. అయితే ఇది అందరికీ వర్తిస్తుందా అంటే చెప్పలేమని నిపుణులు అంటున్నారు. బరువు తగ్గడం అనేది పూర్తిగా ఆ వ్యక్తి ఆరోగ్యం, శరీర తత్వం మీద ఆధారపడి ఉందని చెప్తున్నారు. కాబట్టి బరువు తగ్గాలని లేదా మైగ్రేన్ దూరం చేసుకోవాలని మీరు యాంటీ ఇన్?ఫ్లమేటరీ డైట్ ఫాలో అవ్వాలనుకుంటే ముందుగా వైద్యుల సలహా తీసుకోండి. దీనివల్ల మీరు మైగ్రేన్ సమస్యతో పాటు, బరువు తగ్గడంలో కూడా మంచి ఫలితాలు చూడగలుగుతారు. నిపుణుల సలహా లేకుండా వీటిని ఫాలో అవ్వడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చు. కాబట్టి ముందుగా వైద్యుల సూచనలు తీసుకోండి.

### తెలుగువారు అన్ని రంగాల్లో
# నెం.1గా ఉండాలి: లోకేశ్

**జ్యూరిక్** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తెలుగు అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలని ఆకాంక్షించారు. "సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఎపికి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటి, క్వాంటమ్ అంటూ ఎపిని చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

# ఇదేమి ప్రభుత్వం
## కుక్కల్ని చంపడంపై ఆగ్రహం

**హైదరాబాద్,** మద్యం తాగి, వాహనాలు నడిపడం వల్ల ఎంతో మంది చనిపోతున్నారని ప్రభుత్వాలు మద్యం దుకాణాలను ఎందుకు మూసివేయడం లేదని నటి, సామాజిక కార్యకర్త రేణుదేశాయ్ ప్రశ్నించారు. హైదరాబాద్ లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు .. ఎన్జీవోల విషయంలో చేసిన వ్యాఖ్యలపై పునరాలోచించాలని కోరారు. కుక్కల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని కోరుకూ పలు ప్రశ్నలు సంధించారు. ప్రెస్మీట్‌లో రేణుదేశాయ్‌తో పాటు యాంకర్ రష్మిగౌతమ్ కూడా పాల్గొన్నారువీధి కుక్కల సమస్యపై స్పందిస్తూ రేణు దేశాయ్ భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. ఎక్కడైనా ఒక కుక్క తప్పు చేస్తే లేదా ఒక అపశ్రుతి చోటుచేసుకుంటే, ఆ ప్రాంతంలోని వందలాది కుక్కలను చంపడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతి కుక్క ప్రమాదకరమైనది కాదు. ఒక కుక్క చేసిన తప్పుకు జాతి మొత్తాన్ని శిక్షించడం ఎంతవరకు న్యాయం అని ఆమె ప్రశ్నించారు. మూగజీవాల పట్ల ద్వేషాన్ని పెంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారుచిన్న పిల్లలపై కుక్కలు దాడి చేస్తున్న సంఘటనలు తనను కూడా కలిచివేస్తున్నాయని చెబుతూనే, వాటిని చంపడానికి బదులు ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఆమె సూచించారు. ఎక్కడైనా కుక్కలు పిల్లలకు హాని చేస్తున్నాయని భావిస్తే, ఆ ప్రాంతాల వివరాలను తమకు తెలియజేయాలని కోరారు. అలాంటి కుక్కల బాధ్యత తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మా లాంటి యానిమల్ లవర్స్‌కు వాటిని అప్పగించండి, మేము వాటిని సంరక్షిస్తాము అని రేణు దేశాయ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె సమాజంలోని ఇతర సమస్యలతో కుక్కల అంశాన్ని పోల్చారు. ప్రతిరోజూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, మరి ఆ కారణంతో ప్రభుత్వం మద్యం దుకాణాలను మూసివేస్తోందా? అని నిలదీశారు. మనుషులు చేసే తప్పులకు లేని కఠిన నియమాలు, కేవలం మూగజీవాల విషయంలోనే ఎందుకు అమలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## పాదయాత్ర ప్రారంభించిన బండ్ల గణేష్

హైదరాబాద్ నటుడు, ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మహా సంకల్పయాత్ర ప్రారంభమైంది. తొలుత వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన ఆయన షాద్ నగర్‌లో ఆయన నివాసం నుంచి తిరుపతి వరకూ పాదయాత్ర ప్రారంభించారు. ఆయన సన్నిహితులు, పలువురు సినీ ప్రముఖులు ఆయన వెంట నడిచారు. ఏపీ సీఎం చంద్రబాబుపై అభిమానంతో ఆయన ఈ పాదయాత్ర చేస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబుపై అభిమానంతో బండ్ల గణేష్ ఈ సంకల్ప యాత్ర చేపట్టారు. స్కిల్ కేసులో అవినీతి జరిగిందనే ఆరోపణలతో వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఆ టైంలో బండ్ల గణేష్ తీవ్ర ఆవేదన చెందారు. పలు కార్యక్రమాల్లో చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఆయన ఎలాంటి మచ్చ లేకుండా తిరిగి వస్తే కాలినడకన శ్రీవారి సన్నిధికి వస్తానని మొక్కుకున్నారు. ఇప్పుడు అది నెరవేరడంతో మొక్కు చెల్లించుకుంటున్నారు. అంతకు ముందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు హీరో శివాజీ మాట్లాడారు. తాను చేపట్టే సంకల్పయాత్ర రాజకీయ యాత్ర కాదని... దేవుడి మొక్కు అని తెలిపారు బండ్ల గణేష్. 'భగవంతుడు నేను అనుకున్నది నెరవేర్చినందుకు ఆయన మొక్కు చెల్లించుకుంటున్నా. చంద్రబాబుపై అభిమానంతో వెంకన్న కొండకు నడిచివెళ్తున్నా. ఓ రోజు ఉదయాన్నే లేచి చూస్తే చంద్రబాబు అరెస్ట్ వార్త విని షాకయ్యా. రోజులు గడుస్తున్నా సార్ బయటకు రాలేదు. ఆయనకు పదవి రావాలనో లేదంటే అధికారంలోకి రావాలనో నేను ఆ వెంకటేశున్ని మొక్కుకోలేదు. ప్రాణాలతో ఆయన బయటకు వస్తే నా గడప నుంచీ నీ గడప వరకూ పాదయాత్రగా వచ్చి నీ మొక్కు చెల్లించుకుంటానని వెంకటేశుని ప్రార్థించా. ఆ ఏడుకొండల వాడి ఆశీస్సులతో చంద్రబాబు బయటకు వచ్చారు. జూలు విడిచిన సింహంలా ఆయన బయటకు వచ్చారు. ఈ యాత్రకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదు. ప్రతీ అభిమాని అడుగు ఇది. కోట్లాది మంది తెలుగు ప్రజల అడుగు ఇది.' అని తెలిపారు. బండ్ల గణేష్ అంటే ఓ శక్తి అని సీనియర్ హీరో శివాజీ అన్నారు. 'బండ్ల గణేష్ అంటే ఓ బ్రాండ్. పరిశ్రమలో నాకు ఫస్ట్ సహాయం చేసింది గణేష్ అన్న. ఆయన ఇండస్ట్రీలో ఎంతోమందికి సహాయం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన అందరివాడు. ప్రజల మనిషి చంద్రబాబు బయటకు రావాలని కోరుకున్నారు. అది నెరవేరడంతో ఇచ్చిన మాట ప్రకారం షాద్ నగర్ నుంచి వెంకన్న సన్నిధి వరకూ పాదయాత్ర చేపట్టారు.' అని అన్నారు

## ఖమ్మంలో ఈసారి పోటీ చేస్తా : రేణుకా చౌదరి

**ఖమ్మం,** మహిళల దుస్తులపై జరుగుతున్న వివాదంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి స్పందించారు. కొద్ది రోజుల క్రితం నటుడు శివాజీ హీరోయిన్ల దుస్తులపై వ్యాఖ్యలు చేయడం, వాటిపై సినీ నటి అనసూయ వంటి వారు స్పందించడంతో మహిళల దుస్తుల అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో ఎక్కువ మంది శివాజీకి మద్దతు పలుకుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మహిళల దుస్తులపై రేణుకా చౌదరి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలో చెప్పడానికి మీరెవరని ఆమె ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాల వేదికగా పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మహిళలను అణగదొక్కాలని ఎవరు ప్రయత్నించినా వారికి తగిన గుణపాఠం చెబుతామని ఆమె అన్నారు. ఇటీవల ఒక మహిళా అధికారిపై మీడియాలో వచ్చిన వార్తలపై కూడా ఆమె తీవ్రంగా స్పందించారు. మహిళల విషయంలో తప్పుడు వార్తలు రాయడం ఏమాత్రం మంచిది కాదని హితవు పలికారుఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ఆమె స్పందిస్తూ, ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పేదల హక్కులను కాలరాసే అధికారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేదని అన్నారు. ఖమ్మంలో ఈసారి పోటీ చేస్తానని ఆమె స్పష్టం చేశారు. తన గెలుపును ఆపే దమ్ము కేటీఆర్‌కు ఉందా అని సవాల్ విసిరారు.

## 100 కోట్ల క్లబ్‌లో అనగనగా ఓ రోజు

**హైదరాబాద్,** యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'అనగనగా ఒక రాజు' చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదలైన ఈ సినిమా, కంటెంట్ ఉన్న చిత్రాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారని మరోసారి రుజువు చేసింది. స్టార్‌డమ్ కంటే కథకే ప్రాధాన్యత ఇచ్చే నవీన్, ఈ చిత్రంతో తన మార్కెట్‌ను అగ్రస్థాయికి తీసుకెళ్లారు. తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన ఈ చిత్రం వసూళ్లలోనూ అదే జోరు చూపించింది. మొదటి రోజే రూ. 22 కోట్ల గ్రాస్ సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. కేవలం మూడు రోజుల్లో రూ. 61.1 కోట్లు రాబట్టిన ఈ సినిమా, ఐదు రోజులు పూర్తయ్యేసరికి రూ. 100.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. పెద్ద సినిమాల పోటీ మధ్యలోనూ నవీన్ సినిమా ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం విశేషం. క్లీన్ కామెడీ, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే భావోద్వేగాలతో దర్శకుడు మారి ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా నవీన్ పోలిశెట్టి తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో సినిమాకు ప్రాణం పోశారని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇదే అసలైన పండగ సినిమా' అంటూ ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ల నుంచి బయటకు వస్తుండటం ఈ సినిమా విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. **ఓవర్సీస్‌లోనూ 'రాజు' గర్జన** స్వదేశంలోనే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'రాజు' గర్జన కొనసాగుతోంది. ముఖ్యంగా యూఎస్ మార్కెట్‌లో ఈ చిత్రం 1 మిలియన్ డాలర్ల వసూళ్లను అధిగమించింది. దీంతో 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రాల తర్వాత వరుసగా మూడోసారి 1 మిలియన్ డాలర్ క్లబ్‌లో చేరిన సినిమాగా నిలిచింది. ఈ హ్యాట్రిక్ విజయంతో అమెరికాలో నవీన్ పోలిశెట్టి తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్‌ను సృష్టించుకున్నారు. కథ, పాత్రల బలాన్ని నమ్ముకుని సినిమాలు చేసే నవీన్, తన విజయపరంపరను కొనసాగిస్తున్నారు

# ఆర్టీసీ బస్సు బోల్తా



**విజయనగరం** గరివిడి మండలం అప్పన్నవలస వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. రాజాం నుండి చీపురుపల్లి వెళ్తున్న పల్లె వెలుగు బస్సు బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 85 మంది ప్రయాణికులు. వారిలో 51 మంది మహిళలు వున్నారు. వారినిలో ఉడుగురికి గాయాలు అయ్యాయి. వారిని చికిత్స కోసం చీపురుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంక్రాంతి సెలవులు తరువాత బస్సులు కిక్కిరిసి ఓవర్ లోడ్ అవుతున్నాయి.

### మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌లను
# ప్రకటించిన కాంగ్రెస్
### మున్సిపల్ సమరానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కీలక భేటీలో ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించింది. కేవలం ఎన్నికల నిర్వహణే కాకుండా, జిల్లాల పునర్విభజన వంటి కీలక పాలనాపరమైన మార్పులకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వడం వల్ల ఈ దఫా ఎన్నికలు మరింత పోటీతో కూడి ఉండే అవకాశం ఉంది. పట్టణ ఓటర్లను ఆకర్షించడం ద్వారా తమ బలాన్ని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అయితే దీనిలో భాగంగానే పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పార్టీకి పట్టు చిక్కేలా ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. సీనియర్ మంత్రులకు ఆయా నియోజకవర్గాల ఇన్–ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. వీరు అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఏకం చేయడం వరకు అన్ని బాధ్యతలను పర్యవేక్షిస్తారు. నియమించిన వారిలో ముఖ్యంగా నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్కాజ్‌గిరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్లకు శ్రీధర్‌బాబు, ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్‌కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంకు కొండా సురేఖ మంత్రులు ఉన్నారు. ఈ నియామకాల ద్వారా స్థానిక నాయకత్వంలో ఉన్న అసంతృప్తిని తొలగించి.. ఐక్యంగా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.

### అభ్యర్థుల వేటలో ఆశావహులు

నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుండటంతో టికెట్ల కోసం ఆశావహులు మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. ముఖ్యంగా అధికార పార్టీలో పోటీ అధికంగా ఉంది. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలు, ఇప్పుడు అధికారంలో ఉండటంతో మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని ఆరాటపడుతున్నారు. అటు ప్రతిపక్షాలు కూడా పట్టణ ప్రాంతాల్లో తమ పట్టు కోల్పోకుండా గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. మరోవైపు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కొత్త పథకాలకు అవకాశం ఉండదు కాబట్టి సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలను పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# చేనులో అగ్ని ప్రమాదం

ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం తర్నం వద్ద ఆదివారం సాయంత్రం ఓ చేనులో నిల్వ చేసిన 100 ప్లాస్టిక్ పైపులకు అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ పోల్ కింద ఉన్న పైపులకు షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పు అంటుకొని భారీగా మంటలు చెలరేగాయి. స్థానికులు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు

# పెన్నానదిలోకి దూకిన మహిళ

**సిద్ధవటం** పెన్నానదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. మండల కేంద్రమైన సిద్ధవటం హైలెవెల్ వంతెన పైనుండి ఆదివారం సాయంత్రం కడప నగరంలోని ఎర్రముక్కపల్లి గ్రామానికి చెందిన శిరీష అనే మహిళ వంతెనపై నుండి పెన్నానదిలోకి దూకి ఆత్మహత్యానికి పాల్పడింది. నదిలో నీటిమట్టం తక్కువగా ఉండడంతో బ్రాహ్మణ వీధి సమీపంలో సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. ఆత్మహత్యానికి పాల్పడిన మహిళా మాట్లాడుతూ వివాహమై 15 సంవత్సరాలు అయిందని తనకు బిడ్డలు పుట్టలేదని ప్రాణం మీద విరక్తి చెంది ఆత్మహత్యానికి పాల్పడ్డానని తెలిపారు. సిద్ధవటం ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు ఆత్మహత్య కు పాల్పడిన మహిళను విచారించి వారి బంధువులకు అప్పగించారు.

### వినుకొండ:నిద్రిస్తున్న
# వ్యక్తి పై కత్తితో దాడి

**వినుకొండ** వినుకొండలో ఆదివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. డిగ్రీ కళాశాల సమీపంలోని పద్మావతి నగర్లో నివసిస్తున్న ఉలవలపూడి రవికిరణ్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు దిండుతో ముఖం నొక్కి, కత్తితో దాడి చేశారు. కేకలు వేయడంతో వారు పారిపోయారు. గాయపడిన రవిని భార్య సైలెజ 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వేమన పద్యాలు నేర్చుకోవడం ద్వారా
# నైతిక విలువలు అలవడతాయి.
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జనవరి 19 :** యోగి వేమన రచించిన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని, చిన్నతనం నుంచే వాటిని అధ్యయనం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో యోగి వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగి వేమన పద్యాలు సామాజిక సమానత్వం, మానవతా విలువలు, నిజాయితీ, కష్టపడి జీవించడం వంటి అంశాలను బలంగా ప్రతిపాదిస్తాయని తెలిపారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వేమన పద్యాలు ఇప్పటికీ ప్రాధాన్యతను కోల్పోకుండా సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఏడాది పొడవునా నిర్వహించాల్సిన జయంతి, వర్ధంతి వేడుకల జాబితాను ముందుగానే సిద్ధం చేసి జిల్లా అధికారులకు పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత నెలలో జరిగే జయంతి, వర్ధంతి కార్యక్రమాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు

# క్షుద్రపూజల కలకలం

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారంవారి గూడెంలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి. అల్లాడి పద్మ అనే మహిళ ఇంటి వరండాలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, జంతు పుర్రెతో పూజలు చేసినట్లు గుర్తించారు. నిన్న అమావాస్య కావడంతో ఎవరో క్షుద్ర పూజలు చేశారని గ్రామస్తులు భయభ్రాంతులకు గురై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**సత్యసాయి** శ్రీ సత్యసాయి జిల్లా అగళి మండలంలోని ఇరిగేపల్లి గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వాహకుడు కర్ణాటక మద్యం అమ్ముతున్నాడని అందిన సమాచారం మేరకు, ఎస్సై శోభారాణి సిబ్బందితో దాడులు నిర్వహించారు.

180 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని స్టేషన్‌కు తరలిస్తుండగా, అతని కుమార్తె మహిళా ఎస్సైపై దాడి చేసింది. తేరుకున్న పోలీసులు నిందితుడిని, అతని కుమార్తెను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

## రేవంత్ రెడ్డి నీ కలిసిన మహబూబ్ నగర్ ఇంచార్జ్



మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్) మహబూబ్ నగర్ జిల్లాలోనీ వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ శివంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.

## ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్** ప్రత్యేక అధికారులు జిల్లాలోని ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ నెలాఖరులోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.ప్రజావాణి కి 250 దరఖాస్తులు:ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి.

## వేమన పద్యాలు నేర్చుకోవడం ద్వారా నైతిక విలువలు అలవడతాయి.

**నంద్యాల, జనవరి 19 :** యోగి వేమన రచించిన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని, చిన్నతనం నుంచే వాటిని అధ్యయనం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో యోగి వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.××ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగి వేమన పద్యాలు సామాజిక సమానత్వం, మానవతా విలువలు, నిజాయితీ, కష్టపడి జీవించడం వంటి అంశాలను బలంగా ప్రతిపాదిస్తాయని తెలిపారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వేమన పద్యాలు ఇప్పటికీ ప్రాధాన్యతను కోల్పోకుండా సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.




# ఆర్గానిక్ పసుపు పంటకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

**సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని పసుపు రైతులకు పిలుపు**

**పసుపు బోర్డు తొలి వార్షికోత్సవ సభలో ఎం.పీ, కలెక్టర్ వెల్లడి**

**ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని హామీ**

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆర్గానిక్ పసుపు పంటకు విస్తృత స్థాయిలో డిమాండ్ ఉన్నందున సేంద్రీయ విధానంలో పసుపు పంట సాగుపై దృష్టిని కేంద్రీకరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో తొలి వార్షికోత్సవ సభ, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని ఎన్.భవానిశ్రీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు ద్వారా ఏడాది కాలంగా రైతులకు అందించిన తోడ్పాటు, చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోర్డు చైర్మన్, కార్యదర్శులు వివరించారు. ఎం.పీ అరవింద్ మాట్లాడుతూ, పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉందని, మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత రైతులు అలుపెరుగకుండా కొనసాగించిన పోరాటాలు, నిరవధిక కృషి ఫలితంగా జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏడాది క్రితం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిందని అన్నారు. బోర్డు ఏర్పాటైన ఫలితంగా ఇక్కడి పసుపు పంటకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఏర్పడుతోందని, విదేశాలకు నిజామాబాద్ ప్రాంత పసుపు పంటను పరిచయం చేయడంలో బోర్డు సఫలీకృతం అయ్యిందని అన్నారు. మునుముందు బోర్డు ద్వారా పసుపు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా చూస్తే పసుపు పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. అయితే రైతులు ఆర్గానిక్ పసుపు పంటను సాగు చేస్తే మరింత డిమాండ్ ఉంటుందని ఎం.పీ సూచించారు. ఎన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినా, ఆర్గానిక్ పసుపు పంటను మంచి డిమాండ్ తో కూడిన ధర పొందవచ్చని, ఈ మేరకు ట్రేడర్లను రప్పించే బాధ్యతను బోర్డు స్వీకరిస్తుందని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పసుపు రైతుల సాధకబాధకాల గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని, వారికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. రైతులు పురాతన సంప్రదాయ పద్ధతులకు బదులుగా, అందుబాటులోకి వచ్చిన ఆధునిక, సాంకేతిక విధానాలలో నాణ్యమైన పసుపు పంటను సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆధునిక యంత్ర పరికరాలను, నాణ్యమైన వంగడాలను వినియోగించడంతో పాటు, సేంద్రీయ విధానంలో పంటను సాగు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంటుందని హితవు పలికారు. పసుపు ఎగుమతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా పసుపు బోర్డు విశేషంగా కృషి చేస్తోందని, రైతులు కూడా మరింత



నాణ్యమైన పసుపు పంటను పండిస్తే మంచి మద్దతు ధర పొందవచ్చని సూచించారు. కేవలం పంట సాగుకే పరిమితం కాకుండా, పసుపు ప్రాసెసింగ్ విధానాలలోనూ శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని, ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ దిశగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, పసుపు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఉద్యానవ శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్ రావు, పసుపు బోర్డు అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# ఆత్మీయ వాతావరణంలో ఘనంగా అనుముల దివ్య - భాస్కర్ జన్మదిన వేడుకలు

**- కుటుంబ విలువలు, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తున్న దివ్య చర్యలు అభినందనీయం**

**- అతిథుల ప్రశంసలు - జన్మదిన శుభాకాంక్షలు**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆరఎవతీచస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ సతీమణి అనుముల దివ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం వారి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బంధు–-మిత్రులు, శ్రేయోభిలాషులు బీఆరఎవతీచస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ, అనుముల దివ్య కుటుంబ విలువలకు, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. గ్రామాభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆమె మరింత చురుకుగా ముందుకు



రావాలని,భగవంతుని కృపా కటాక్షాలతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు ,ఆహ్వానితుల హర్షాతిరేకాల మధ్య జన్మదిన వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో బంధు, మిత్రులు,



# కొడపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు సిలబస్ ఎంత వరకు అయింది. ఎలా చదువుతున్నారు. హాజరు ఎలా ఉంది.? అని అడిగారు.సోషల్ మీడియా కు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతి లో100% శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టు లలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండవీటి



ఆరోగ్యం పాఠశాల లోని పరిస్థితులు,అవసరాలు,సబ్జెక్ట్స్ వారిగా వివరించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపన్నపేట మండలం మెదక్ జిల్లా



పదవతరగతి లో 100 % శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శం గా నిలవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సనాతన ధర్మ రక్షణలో ఆయుర్వేదానిది కీలక పాత్ర

**– శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి**

నేలకొండపల్లి (ప్రశ్న న్యూస్) నేలకొండపల్లిలో ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్న "ఇంటింటికి రామానుజుడు" పాదయాత్రలో భాగంగా పరమ పూజ్య త్రిదండి చినజీయర్ స్వామి వారిని "ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం" ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సింహాచలం లక్ష్మణస్వామి నేతృత్వంలో ప్రతినిధుల బృందం స్వామివారిని దర్శించుకుని, ప్రాచీన ఆయుర్వేద వైద్యులకు ఎదురవుతున్న సమస్యలు, పరంపర వైద్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకతపై సమగ్ర విన్నప పత్రాన్ని (మెమొరాండం) సమర్పించారు.

**- స్వామి వారి మంగళాశాసనాలు..**

– ఈ సందర్భంగా విన్నప పత్రాన్ని ఆద్యంతం క్షుణ్ణంగా పరిశీలించిన చినజీయర్ స్వామి వారు, సంఘం చేస్తున్న కృషిని ఎంతగానో అభినందించారు.స్వామి వారు మాట్లాడుతూ "సనాతన ధర్మంలో ఆయుర్వేదం ఒక భాగమని, ప్రాచీన మూలికా వైద్యాన్ని, పరంపర వైద్యులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అభిప్రాయపడ్డారు. మీ సంకల్పం చాలా గొప్పదని, తప్పకుండా మీ ప్రయత్నాలు నెరవేరుతాయని ఆశీర్వదిస్తూ, సంఘ సభ్యులకు దివ్య మంగళాశాసనాలు అందజేశారు.

**- ప్రాచీన జ్ఞాన వారసత్వానికి అండగా..**

– ప్రాచీన భారతీయ వైద్య విజ్ఞానాన్ని భావితరాలకు అందించడంలో పరంపర వైద్యులు చేస్తున్న సేవలను స్వామి వారు ప్రశంసించడం విశేషం. ఆధ్యాత్మికత మరియు ఆరోగ్యం పక్కపక్కనే సాగాలని, అప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

– ఈ కార్యక్రమంలో ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి, ప్రధాన కార్యదర్శి ఆచార్య హరీష్, సహాయ కార్యదర్శులు కంటే లక్పతి, చింత దేవిదాస్ ఇతర కార్యవర్గ సభ్యులు కలిపి మొత్తం 10 మంది ప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు.

– స్వామి వారి నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు,



తమ లక్ష్యానికి వారి ఆశీస్సులు లభించడం పట్ల సంఘం అధ్యక్షులు లక్ష్మణస్వామి, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో స్వామి వారి స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# పరిశుభ్రత పాటించకపోతే వ్యాపార అనుమతులు రద్దుచేస్తాం

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్




అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్) వ్యాపారస్తులు తప్పనిసరిగా పరిశుభ్రతపై దృష్టి సారించాలని అమీన్ పూర్ జిహెచచవతీతీచంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ కోరారు. సోమవారం నాడు అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని పలు దుకాణ సముదాయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జిహెచచవతీతీచంసి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ జిహెచచవతీతీచంసి పరిధిలోని పలు కాలనీలోని మరియు ప్రధాన రహదారి పరిధిలోని వ్యాపారస్తులతో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మీ దుకాణం సముదాయాల నుంచి చెత్తను వేరువేరుగా చేసి తడి మరియు పొడి చెత్తగా వేరుచేసి జిహెచచవతీతీచంసి చెత్త బండికి తప్పనిసరిగా చెత్తని వేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్త డబ్బాలు ఏర్పాటు చేయని దుకాణదారులపై ఆయన చర్యలు తీసుకున్నారు దీనిలో భాగంగా మొత్తం 97 నోటీసులు దుకాణదారులకు జారీచేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పదివేల జరిమానామ విధించారు. ఒకవేళ పరిశుభ్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనిచో అధికారుల ఆదేశాలను లెక్కచేయని దుకాణదారుల లైసెన్స్ లను రద్దు చేస్తామని డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ హెచ్చరించారు.ఈ యొక్క స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో జిహెచచవతీతీచంసి సర్కిల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మామిడిలో పూత, కాయ దశలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) హవేలీఘనాపూర్ మండలంలోని ఫరీద్పూర్ గ్రామంలో రైతుల పలు మామిడి తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పోతదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ..మామిడిలో పూత, కాయ ఎదుగుదలకు తక్కువ వర్షపాతం తక్కువ తేమ అవసరం. వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, గాలి, సూర్యరశ్మి మామిడి చెట్లను వివిధ దశలలో ప్రభావితం చేస్తాయి. పంట పెరుగుదల, ఉత్పాదకతలో ఇవి ప్రధానపాత్ర పోషించి పంట ఉత్పత్తిని నిర్ణయిస్తాయి. మామిడి పండించే అన్నిప్రాంతాలలో పూత, కాయ ఎదుగుదల, రుచి అనేవి ముఖ్యంగా వాతావరణంపై ఆధారపడి ఉంటాయి.మామిడి పూతసమయంలో వర్షపాతం చాలా కీలకం. మామిడి పండు పెరుగుదల, అభివృద్ధికి నెలవారి వార్షిక వర్షపాతం చాలా ముఖ్యమైనది. సాధారణంగా మామిడిలో పూత డిసెంబర్ రెండవ వారం నుండి జనవరి మొదటి వారంలోపు ప్రారంభమవుతుంది. ఉష్ణోగ్రత పెరుగుతున్న కొద్దీఆలస్యంగా పూతకు వచ్చిన కొమ్మల్లో మగపుష్పాలు అధికంగా ఏర్పడతాయి. 14లీజ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడుపూత ఆలస్యంగా వస్తాయి. పూతకు రాని తోటల్లో, తేలికపాటి తడులు ఇచ్చినట్లయితే పూమొగ్గలు విచ్చుకొని పుష్పగుచ్చాలు ఏర్పడతాయి. పూమొగ్గలువిచ్చుకొని పుష్పగుచ్చాలు ఏర్పడతాయి. పూమొగ్గలు పిందెగా మారుతున్న దశలో చెట్లకు నీరు ఇవ్వడం మొదలుపెట్టి, ఎరువులు వేసుకొని క్రమం తప్పకుండా నీరు ఇచ్చినట్లయితే త్వరగా పిందె కడుతుంది, కట్టిన పిందె రాలిపోకుండా కాపాడుకోవచ్చు. రాత్రి ఉష్ణోగ్రత 10లీజ కంటే తక్కువ ఉంటే, గాలిలో తేమ ఎక్కువ ఉన్నా కూడా పూతపై ప్రభావం చూపిస్తుంది, రాత్రి ఉష్ణోగ్రత 15లీజ కంటే ఎక్కువ ఉన్న పగటి ఉష్ణోగ్రత 25–30లీజ ఉన్న యెడల పుష్పాలు పగిలి పిందెలుగా మారతాయి. ఉష్ణోగ్రత లో వ్యత్యాసం, గాలిలో తేమ ఎక్కువగా ఉండుట వలన, అసమాన వర్షపాతం మరియు వాతావరణం పూత రావడంపై ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా వాతావరణ పరిస్థితులలో పూత ఆధారపడి ఉంటుంది. రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు, తగు జాగ్రత్తలు పాటిస్తూ మంచి దిగుబడులు సాధించవచ్చు. 1. పూత మెరుగుపరచడానికి చీడ పీడల నివారణ, 2. పొటాషియం నైట్రేట్ పిచికారి చేయడం, 3. పలుచగా నీటి తడులను ఇవ్వడం 4. 4. పిందె కట్టడాన్ని మెరుగుపరచడానికి 13–0–45 ఏ10 గ్రా లేదా 0–52–34 (మోనో పొటాషియం ఫాస్ఫేట్) ఏ10 గ్రా/లీ ం బోరాన్ ఏ 1.25 గ్రా/లీ. పిచికారీ చేయాలి. 5. పూత మరియు పిందె రాలడాన్ని నియంత్రించడానికి ప్లానోఫిక్స్ ఏ 4.5 మి.లీ/25 లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలనీ వ్యవసాయ అధికారి ప్రతాప్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి రచన, రైతులు



తదితరులు ఉన్నారు.

# 36వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీని సోమవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. నియోజకవర్గంలో క్రీడల పైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న క్రీడాకారులకు. అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, ఇక్బాల్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఎల్లయ్య, గిరి, సంజీవ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు 'చేయూత'

### 346 మంది మహిళా సంఘాలకు 90,24,810 వడ్డీ రూపాయల చెక్కు అందజేసిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమం లో 346 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పథకం ద్వారా మొత్తం రూ.90,24,810 విలువైన డబ్బుల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనాంపల్లి రోహితరావు మాట్లాడుతూ,.."మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబానికి వెన్నెముక మహిళే. ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి మహిళ ఆర్థిక స్థితిగతుల పైనే ఆధారపడి ఉంటుంది. అందుకే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. మెదక్ నియోజకవర్గానికి 120 కోట్ల నిధులు తెచ్చామన్నారు. మెదక్ విద్యాభివృద్ధికై రామాయంపేటలో 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ నిధులను మీ చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకోవాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు ఎదుర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి భయం అవసరం లేదు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. మహిళా సాధికారత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. మెప్మా ద్వారా ఇలాంటి మరిన్ని పథకాలను నేరుగా మీ దరికి తీసుకొస్తాం.మెదక్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం," అని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్థిరపడాలి. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది," అని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని 854 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకం ద్వారా మూడు కోట్ల 94 లక్షల వడ్డీ డబ్బులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిమెప్మా పిడి హన్మంత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సునీత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, పోచేందర్,జ్యోతి,గోదల కృష్ణ వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు ప్రభుత్వానికి, మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 11మంది లబ్ధిదారులకు సుమారు రూ 5 లక్షల విలువ సిఎంఆరచవతీతీచఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

పేదల వైద్యం కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమం పట్టణ సీనియర్ నాయకులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్,హరిత నర్సింగ్ రావ్, గాడి రమేష్, గూడూరి ఆంజనేయులు గౌడ్, పోచేందర్, జ్యోతి, గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత వృత్తి చేస్తున్నాగీత కార్మికులసోసైటీ లు పునరుద్ధరణ చేయండి

### టిఆరచవతీతీచస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు మీరు నిండు అసెంబ్లీ లో మాట్లాడిన మాటలు గుర్తు తెచ్చుకోండి

### కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ. అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్. కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్



ములుగు(ప్రశ్న న్యూస్) 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్టంలో ని ఏజెన్సీలో వృత్తి చేస్తున్న కల్లు గీత సొసైటీలనుఅప్పటి పాలకులు రద్దు చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు 26 సంవత్సరాలు గడుస్తున్న ఏజెన్సీలు అనాదిగా వృత్తి చేస్తున్న కల్లు గీత కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక అనాధలుగా బతుకు జీవుడా అంటూ కాలం గడుపుతున్నారు. తాడిచెట్లు పకృతి సిద్ధంగా అన్ని గ్రామాల్లో ఉంటున్నాయి ఏ వృత్తికి లేని ఆటంకం కేవలం ఏజెన్సీ లో అనాదిగా కుల వృత్తి అయినా గీత వృత్తి చేసుకొని జీవనం కొనసాగిస్తున్నా గీత కార్మికుల సొసైటీలను రద్దు చేయడం సమంజసం కాదు. 26 సంవత్సరాలుగా వృత్తిలో తాటి చెట్ల మీద నుండి పడి మృతి చెందిన బాధితులుమరియు ఎంతో మంది అంగా వికలాంగులుమారిన వారు ఉన్నారు. వారికి ఒక రూపాయి కూడా ఎక్కడ రాలేదు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికుల పెన్షన్ సౌకర్యం లేదు. 560 జిఓ ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి లేదు ఇలా ప్రభుత్వంనుండి వచ్చే ఏ సంక్షేమ పథకం అందడం లేదు. అప్పటినుండి ఇప్పటిదాకా పోరాటాలు చేస్తున్నాపాలకులు మారిన ప్రభుత్వాలు మారిన ఏజెన్సీ గీత కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదు. మీరు గత టీఆరచవతీతీచస్ ప్రభుత్వంలోనిండు అసెంబ్లీలో ఏజెన్సీ గీత కార్మికులు పడుతున్నా బాధలు చాలా వివరంగా మాట్లాడం జరిగింది. ప్రభుత్వాన్నిఏజెన్సీ గీత కార్మికుల బాధలు చెప్పుతూ నిలదీయడం జరిగింది.ఏజెన్సీలోరద్దు చేసిన సొసైటీ లు తక్షణమే పునరుద్ధరణ చేయాలని వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆ రోజు ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. ఎన్నికల ముందు మీరు కూడా ఏజెన్సీలో కల్లు వృత్తి చేస్తున్న గీత సొసైటీలను పునరుద్ధరణ చేస్తామని వారికి అన్ని రకాల సంక్షేమా పథకాలు వర్తిస్తామని చెప్పడం జరిగింది. అధికారం లో కి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏజెన్సీ సొసైటీల మీద కనీసం సమీక్ష కూడా జరపకపోవడం సరి అయింది కాదు. ఇప్పటికైన మీరు నిండు మనసుతో ఆలోచించి ఏజెన్సీ సొసైటీలో అనాదిగా కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికుల కోసం ఆలోచించి సొసైటీలను పునరుద్దారణ చేయాలని మిమ్మల్ని వేడుకుంటున్నాము. అలాగే గీత కార్మికులకు ఇచ్చిన హామీలు గీత కార్మికులకు టూ వీలర్ బైకులు 50 సంవత్సరాలు నిండిన వారికి వృత్తి పించన్లు అన్ లైన్ ఓపెన్ చేయడం ఎక్స్ గ్రేషియా పెంచటము లాంటి ఏఒక్కటి ఇప్పటికి అమలు చేయలేదు. వాటిని తక్షణమే అమలు చేయాలని కోరుతున్నామని కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్. కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# చిన్నతనం నుండే విద్యతోపాటు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

### మదీనా వాచ్ హాజీ ఇంతియాజ్ అహ్మద్



పవిత్ర ఖురాన్ అభ్యసించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం గూడూరు (ప్రశ్న న్యూస్) చిన్నతనం నుండే విద్యతోపాటు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నెల్లూరు మదీనా వాచ్ అధినేత హాజీ ఇంతియాజ్ అన్నారు. గూడూరు మండలం విందూరులో విద్యతో పాటు ఖురాన్ పవిత్ర గ్రంధాన్ని అభ్యసించిన విద్యార్థులను సన్మానించారు. బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విందూరు లాంటి కుగ్రామంలో ఆనందకరమైన వేడుకను నిర్వహించారని మత గురువుల సేవలను కొనియాడారు. విందూరు గ్రామంలో ముస్లిం సోదరులకు పండగ వాతావరణం నెలకొంది. చిన్ననాటి నుండే పిల్లలు ధార్మిక విద్యపై ఆసక్తి పెంచుకోవాలని, దీన్-ఏ-ఇస్లాం మార్గంలో నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ మదీనా వాచ్ అధినేత షేక్ ఇంతియాజ్, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అబూబకర్ సిద్దిక్ మజీద్ లోని ఖురాన్ పూర్తి చేసి, సూరాలను నేర్చుకున్న 3 నుండి 10 సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులను ప్రోత్సహించేందుకు డాక్టర్ షేక్ ఇంతియాజ్, వారి మిత్రులు సొంత ఖర్చులతో తోఫాలు (బహుమతులు) అందజేశారు. 70 మంది పిల్లలు ఖురాన్ చదువుతున్న , పిల్లలను చెన్నై, గూడూరు, నెల్లూరు నుండి వచ్చిన ముస్లిం మత పెద్దలు గ్రామంలోని పిల్లలను అభినందించారు. గ్రామంలోని ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 20 మంది పిల్లలు పైగా ఖురాన్( గ్రంథం ) పూర్తిచేసిన శుభ సందర్భంగా పిల్లలకు మత పెద్దలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ లీడర్ మదీనా వాచ్ హాజీ ఇంతియాజ్ మాట్లాడుతూ విందురు గ్రామంలోని మదర్స వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముందుగా పిల్లల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. చాలా చక్కగా పిల్లలను క్రమశిక్షణ నేర్పించారని, చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అరబ్బీ, ఇంగ్లీష్, తెలుగు మాట్లాడడం సమాజానికి చాలా అవసరం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ లతీఫ్, షహాబుద్దిన్, తమీజుల్ హాక్, షఫీ మౌలానా, గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ ఫిలిం కాంటెస్ట్..

### గెలిస్తే రూ.10 కోట్ల సినిమా చేసే ఛాన్స్ అంటున్న మంచు విష్ణు



టాలెంట్ ఉండి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యంగ్ డైరెక్టర్లను ప్రోత్సహించేందుకు సరికొత్త ఆలోచనతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు మంచు విష్ణు. కొత్త టాలెంట్‌ను వెలికితీసేందుకు హోం బ్యానర్? అవా ద్వారా భారీ షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌ను మంచు విష్ణు ప్రకటించాడు. అవా ఇంటర్నేషనల్ షార్ట్? ఫిలిం కాంటెస్ట్ పేరుతో నిర్వహించనున్న ఈ కాంపిటీషన్‌లో పాల్గొనాలనుకునేవారు 10 నిడివితో షార్ట్ ఫిలింను రూపొందించాలి. స్టోరీ టెల్లింగ్, దర్శకత్వ ప్రతిభ ఆధారంగా విన్నర్లను ఎంపిక చేస్తారు.ఇక ఈ పోటీలో గెలిచిన దర్శకుడికి ఏకంగా రూ.10 కోట్ల బడ్జెట్‌తో సినిమా చేసే అవకాశం కల్పించనున్నారు. ఈ విషయమై మంచు విష్ణు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతిభావంతులను మెయిన్ స్ట్రీమ్ సినిమాల్లోని తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపాడు. ఈ పోటీకి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇతర వివరాలకు సంబంధించి అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియా ఖాతాల ద్వారా వెల్లడించనున్నారు. మంచు విష్ణు ప్రకటించిన ఈ కాంటెస్ట్?లో పాల్గొని మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి మరి.

# టాలీవుడ్ సేఫెస్ట్ హీరోగా నవీన్ పొలిశెట్టి..

## రిస్క్ తక్కువ, రిటర్న్స్ ఎక్కువ..!



ఛీ్ఘజవవఅ్రాశీశ్రీఅంష్ట్రవ్‌ఎ ఎ తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ప్రస్తుతం సక్సెస్ ఎప్పుడు ఎలా వస్తుందో అంచనా వేయలేని పరిస్థితులున్నాయని తెలిసిందే. స్టార్ హీరో.. భారీ బడ్జెట్ సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకుంటుందనేది గ్యారంటీగా చెప్పలేం. ఇలాంటి పరిస్థితుల్లో మోస్ట్ డిపెండెబుల్ యాక్టర్‌గా నిలుస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిపోయాడు నవీన్ పొలిశెట్టి. ఇండస్ట్రీ విలువలకు ఇబ్బంది కలిగించకుండా.. బాక్సాఫీస్ వద్ద బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుంటున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ ఖాతాలో అరుదైన ఫీట్ చేరిపోయింది. నాలుగు థియాట్రికల్ హిట్స్‌తో అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి, అనగనగా ఒక రాజు.. ఈ నాలుగు చిత్రాలు సాలిడ్ హిట్స్‌గా నిలిచాయి. అనగనగా ఒక రాజు వరల్డ్ వైడ్‌గా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్ అధిగమించి.. నవీన్ పొలిశెట్టి కెరీర్‌లో రూ.100 కోట్ల సాధించిన తొలి సినిమాగా నిలుస్తోంది. ఓవర్సీస్‌లో ప్రత్యేకించి యూఎస్ మార్కెట్‌లో అద్భుతమైన పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టేస్తుంది.భిన్నమైన నిర్మాణ సంస్థలు, డిఫరెంట్? జోనర్లలో సినిమాలు చేస్తూ ఒకే రకమైన సక్సెస్ నవీన్ పొలిశెట్టిని ఫాలో అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు ఎంతో విశ్వసించే వ్యక్తిగా నిలిచిపోయాడు నవీన్ పొలిశెట్టి. కొన్ని సార్లు ఖర్చు పెరగడం, ప్రేక్షకుల ఊహించని ప్రవర్తన లాంటి విషయాలు చాలా బ్యానర్లను చిక్కుల్లో పడేస్తాయి. నవీన్ పొలిశెట్టి సినిమా మాత్రం వారిలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగిస్తాయి. నవీన్ పొలిశెట్టి లీడ్ రోల్? చేస్తున్నాడంటే రిస్క్ తక్కువ.. రిటర్న్ ఎక్కువ అని ఫిక్సయిపోతారు నిర్మాతలు. మొత్తానికి తనను నమ్ముకున్నమూవీ లవర్స్?కు మంచి వినోదాన్ని అందిస్తూ.. మరోవైపు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు కాసుల వర్షం కురిపిస్తూ హాట్? టాపిక్?గా నిలుస్తున్నాడు నవీన్ పొలిశెట్టి.

# అందులో ఏమాత్రం నిజం లేదు



వరుస సినిమాలతోనే కాదు.. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ఎప్పుడూ దగ్గరగా ఉంటారు నటి రష్మిక (ఖీజీబష్ట్రఎతిఎజీ). తాజాగా ఆమె ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. తనపై వచ్చిన రూమర్స్, తన సినిమాల గురించి పలు విషయాలను పంచుకున్నారు. "నేను 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పని చేస్తున్నాను. ఎలాంటి భాషాపరమైన హద్దులు లేకుండా భిన్నమైన చిత్రాలను ఎంచుకుంటూ అలరిస్తున్నాను. ఇకపై కూడా అలానే ఉంటాను. అన్నిరకాల చిత్రాల్లో నటించాలని ఉంది. నేను హీరోయిన్‌ని. ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే నా పని. అందరికీ నచ్చే చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటా. అందుకే కమర్షియల్, లవ్ స్టోరీ, స్త్రీ ప్రాధాన్యం ఉన్న చిత్రాలు.. ఇలా అన్నీ అంగీకరిస్తాను. కొందరికి ప్రేమ కథలు ఇష్టం.. మరికొందరికి కమర్షియల్ చిత్రాలంటే ఇష్టం. వాళ్లందరి కోసమే వైవిధ్యమైన కథలను ఒకే చేస్తుంటాను". "వ్యూస్‌తో డబ్బులు సంపాదించడం కోసం నెగెటివిటీ సృష్టించి కొందరు మనపై ఏదేదో రాస్తారు. వాళ్లకు నిజంగానే నాపై కోపం ఉండొచ్చు.. దానికి ఇంకాస్త యాడ్ చేసి రాస్తుంటారు. నిజాయతీగా చెప్పాలంటే అలాంటి వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. పోనీలే.. వాళ్లను కూడా బతకనీ అని వదిలేస్తా. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ కామన్. అందుకే అందరి పైనా వార్తలు వస్తూనే ఉంటాయి. ఏదోఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుంది అని అనుకుంటా.

# బిగ్‌బాస్-9: విన్నర్‌గా లేడీ టైగర్



ప్రేక్షకులను చివరి వరకూ ఉత్కంఠలో ఉంచిన రియాలిటీ షో బిగ్‌బాస్ తెలుగు ఇటీవల ముగిసిన విషయం తెలిసిందే. ఊహించని విధంగా ఈ సీజన్‌లో కళ్యాణ్ పడాల విజేతగా నిలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఇప్పటి వరకూ తెలుగు బిగ్‌బాస్‌కు లేడీ విన్నర్ లేకపోవడం విశేషం. ఓటీటీ వెర్షన్‌లో మాత్రమే బింధు మాధవి ఈ ఘనత సాధించింది. ఇక మరోవైపు తమిళం, కన్నడ భాషల్లో ప్రసారమవుతున్న బిగ్‌బాస్ షోలు కూడా చివరి దశకు చేరుకున్నాయి. కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి హోస్ట్‌గా వ్యవహరించిన తమిళ బిగ్‌బాస్ సీజన్-9 జనవరి 18న గ్రాండ్ ఫినాలేతో ముగిసింది. గతేడాది అక్టోబర్ 5న ప్రారంభమైన ఈ షోలో మొత్తం 20 మంది కంటెస్టెంట్లు పాల్గొన్నారు. మూడో వారంలో దివ్య గణేష్, అమిత్, సాండ్రా, ప్రజిన్ వైల్డ్ కార్డ్ ఎంట్రీలుగా హౌస్‌లోకి అడుగుపెట్టారు. వైల్డ్ కార్డ్‌గా వచ్చినప్పటికీ దివ్య గణేష్ క్రమంగా తన ఆటతీరును మెరుగుపరుచుకుంటూ బలమైన కంటెస్టెంట్‌గా మారింది. జనవరి 18న జరిగిన గ్రాండ్ ఫినాలేలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఆమె విన్నర్‌గా నిలిచింది. ఈ సీజన్‌లో శబరి ఫస్ట్ రన్నరప్‌గా, వికెల్స్ విక్రమన్ సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. ఇక విజేతగా నిలిచిన దివ్యకు రూ.50 లక్షల ప్రైజ్‌మనీని దక్కించుకుంది. టెలివిజన్ సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న దివ్య గణేష్, 'భాగ్యలక్ష్మి' సీరియల్‌లో జెన్నీ పాత్రతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది.



# కీర్తికి మరో అవకాశం

**హిందీలో మరో అవకాశం కీర్తి సురేశ సొంతమైంది. ఈసారి ఆమె బాలీవుడ్ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో కలిసి నటించనుంది. 2024లో 'బేబీ జాన్' సినిమాతో ఆమె హిందీ తెరకు పరిచయమైంది. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో ఆదరణ పొందలేదు. అయితేనేం, మరో కీలకమైన అవకాశం ఆమె తలుపు తట్టింది. టైగర్ ష్రాఫ్, విద్యుత్ జమ్వాల్ కలిసి ఓ యాక్షన్ ప్రేమకథలో నటించనున్నారు. ఇందులోనే కీర్తి కథానాయికగా ఎంపికైంది. మొదట కృతిశెట్టి పేరు కూడా వినిపించింది. కానీ చివరకు కీర్తిసురేశ్ పేరుని చిత్రబృందం ఖరారు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి 'రౌడీ జనార్ధన' చిత్రంలో నటిస్తోంది కీర్తి. మలయాళంలోనూ ఓ చిత్రం చేస్తోంది. 2024లో ఆంటోనీ తటిల్‌ని పెళ్లి చేసుకున్న ఆమె కెరీర్ పరంగా కాస్త వేగం తగ్గించినట్టు కనిపించినా, ఇప్పుడు మళ్లీ వరుస ప్రాజెక్టులతో బిజీ అయిపోయింది.**

# కేవలం 6 రోజుల్లోనే బ్రేక్ ఈవెన్



సంక్రాంతి బరిలో చిరంజీవి నటించిన 'మన శంకర వర ప్రసాద్ గారు' 6 రోజుల క్రితం థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. రోజులు గడిచే కొద్దీ మరింత జోరుగా దూసుకెళుతోంది. కుటుంబ ప్రేక్షకులలో చిరంజీవికి ఉన్న అద్భుతమైన ఆదరణ, అనిల్ రావిపూడి అదిరిపోయే కథనం, వెంకటేష్ ప్రత్యేక పాత్ర, కథానాయికగా నయనతార ఆకట్టుకునే నటన కలగలిసి థియేటర్లలో పండగ నెలకొంది.బిగ్ ఫిలిమ్స్ సాధించడానికి వారాలు పట్టే విజయాన్ని ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే సాధించింది. ఈ చిత్రం దేశీయంగా, విదేశాలలో అన్ని ప్రాంతాలలో కేవలం ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే అద్భుతమైన 261 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, 300 కోట్ల గ్రాస్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రం 'దే కాల్ హిమ్ ఓజీ' (2.78 మిలియన్లు) ఫైనల్ సేల్స్‌ని అధిగమించి, 6 రోజుల్లో 2.81 మిలియన్లకు పైగా టిక్కెట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఏపీ, తెలంగాణలో అత్యధిక షేర్ వసూలు చేసిన చిత్రాలలో ఈ చిత్రం 13.85 కోట్లతో రెండవ స్థానంలో నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం 14.05 కోట్ల షేర్‌తో అగ్రస్థానంలో ఉంది. అంతకుముందు, ఈ చిత్రం ఐదవ రోజు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచి, 'ఆర్‌ఆర్‌ఆర్' ఇండిస్టీ రికార్డును బద్దలు కొట్టింది. విదేశాలలో

# కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్‌కు ఘన సన్మానం



మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్‌గా ఇటీవల గెలుపొందిన ప్రజా సేవకులు, ప్రజా నాయకుడు గుడిసె గట్టయ్య యాదవ్‌కు యాదవ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధి రమేష్ యాదవ్ ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ కాంటెస్టెడ్ మెంబర్ పొన్నం రవీందర్ యాదవ్ కూడా పాల్గొని గుడిసె గట్టయ్య యాదవ్?ను అభినందించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో గుడిసె గట్టయ్య యాదవ్ అంకితభావంతో పనిచేస్తారని, సర్పంచ్‌గా కన్నాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్ధి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, యాదవ సమాజం నుంచి ప్రజాప్రతినిధులు ఎదగడం గర్వకారణమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ అనుముల భాస్కర్





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితేను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్యతో పాటు సెంచు సంపత్, కిషన్, గూడ రమేష్, ఆవుల లక్ష్మణ్, అనుముల దేవయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ భేటీ సందర్భంగా గ్రామాభివృద్ధి, శాంతి భద్రతల అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించినట్లు సమాచారం.

# పుట్టినరోజు వేడుకను

## హరిత సందేశంగా మార్చిన చిందం ప్రణీత

- వ్యవసాయ క్షేత్రంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం
- సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో మొక్క నాటిన చిందం కుటుంబం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినీపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ – జాహ్నవి దంపతుల పెద్ద కుమార్తె,విద్యార్థిని చిందం ప్రణీత తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తమ కుటుంబ సభ్యులతో కలిసి వారి వ్యవసాయ క్షేత్రంలో సోమవారం మొక్క నాటారు. ఈ కార్యక్రమం జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో నిర్వహించామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిందం రమేష్ – జాహ్నవి, చిందం ప్రణీత, చిందం తిరుపతి, శశి, వందన, ప్రియాంక, మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు, వార్డు సభ్యులు బుర్ర రాజు, చేపూరి మహిపాల్ రమేష్, ముదాం కమలాకర్, దయ్యాల మల్లేశం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : చల్లా వెంకట్రాజం
- "అరివ్ అలైవ్" థీమ్‌తో రోడ్డు భద్రతపై అవగాహన
- వ్యాస రచన - చిత్రలేఖనం పోటీలతో రహదారి భద్రతపై అవగాహన



వేములవాడ (ప్రశ్న న్యూస్) రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ఉద్దేశంతో వేములవాడ రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరివ్ అలైవ్" అనే థీమ్‌తో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎసచవతీతీచ వెంకట్రాజం మాట్లాడుతూ– ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని "అరివ్ అలైవ్" థీమ్ ప్రతిబింబిస్తుందని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ధరించకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్ పాల్గొన్నారు.

# న్యాయనేత్రం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి జి. రాజగోపాల్

- ఆవిష్కరణ కార్యమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు



ఖమ్మం(ప్రశ్న న్యూస్) సామాన్యులకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తూ, న్యాయ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలన్న లక్ష్యంతో ఆవిర్భవించిన న్యాయనేత్రం సంస్థ, దైనందిన జీవితంలో న్యాయవాదులకు ఉపయోగపడే తొలి క్యాలెండర్‌ను రూపొందించుకుంది. ఈ కేలండర్‌ను జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల మరియు బార్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ న్యాయవాదుల సమక్షంలో జిల్లా జడ్జి జి. రాజగోపాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. తిథులు, పంచాంగం లేకుండా కేవలం పని దినాలు, సెలవు దినాలు, సివిల్ వెకేషన్స్ సమాచారం మాత్రమే ఇందులో ప్రతిబింబించేలా కేలండర్‌ను రూపొందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రాజగోపాల్ న్యాయనేత్రం సంస్థ గురించి అడిగి తెలుసుకున్నారు. న్యాయనేత్రం పబ్లికేషన్ నుంచి రానున్న పుస్తకాలు, యూట్యూబ్ ఛానల్, మరియు న్యాయనేత్రం వెబ్‌సైట్ ద్వారా న్యాయసంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇటు న్యాయవాద వృత్తిలో ఉన్న వారితో బాటు సామాన్య ప్రజలకు కూడా అందిస్తున్నట్టు న్యాయనేత్రం చైర్మన్ అయితగాని జనార్ధన్ తెలిపారు. సంస్థ మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని కార్యక్రమానికి హాజరైన సీనియర్ న్యాయవాదులు ఆకాంక్షించారు. న్యాయనేత్రం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కోర్టు ముఖ్య పాలనాధికారి సంజయ్ షెట్కర్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి గద్దల దిలీప్, స్పోర్ట్స్ సెక్రటరీ కె.వి.వి లక్ష్మి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు ఓరుగంటి శేషగిరి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర బాధ్యులు పొట్లపల్లి విప్లవ కుమార్‌తో బాటు సీనియర్ న్యాయ వాదులు రావుల వెంకట్, అంబేద్కర్, శ్రీనాథ్‌లు మరియు న్యాయనేత్రం బాధ్యులు కోటేరు స్పందన రెడ్డి, బాసిపొంగు కవిత, ధర్మసోత్ ప్రమీల, అయితగాని అక్షరలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ : గరిమా అగ్రవాల్
- పోస్టర్ విడుదలతో మైనారిటీ విద్యపై ప్రచారానికి శ్రీకారం



వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలలో అడ్మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన పోస్టర్?ను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌళిక వసతులు, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలని కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి భారతి, మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ (వేములవాడ బాయ్స్--1), సిరిసిల్ల గర్ల్స్ మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ ఉరుసా ఫాతిమా పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక - మానసిక వికాసం

- గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి
- కోరుట్ల శాసనసభ్యులు : డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- అయిలాపూర్?లో క్రికెట్ పోటీలు - బహుమతుల ప్రదానం




కోరుట్ల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా,కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో జరిగిన క్రికెట్ పోటీలలో క్రీడాకారుల బహుమతుల ప్రదానోత్సవానికి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సోమవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామస్తులు స్వయంగా చందాలు వేసుకొని క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఇలాంటి ప్రయత్నాలు గ్రామ ఐక్యతకు, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.క్రీడలు శారీరక--మానసిక వికాసానికి ఉపయోగపడతాయని, గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి క్రమశిక్షణతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు.

# తుక్కాపూర్ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో సోమవారం నాడు పశువైద్య శిభిరం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజన్ వ్యాధులు రాకుండా వ్యాధినివారణ టీకాలు వేయించుకోవాలని పాడి పశు వులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం వలన మేలు జాతి దుడలు జన్మిస్తాయని అన్నారు కార్యక్రమంలో రంగంపేట్ పశువైద్య అధికారి డాక్టర్ ప్రియాంక ఈ కార్యక్రమంలో పశువులను పరిశీలించి మందులు ఇవ్వడం జరిగింది లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు మానయ్య , శ్రీకాంత్ , ప్రవీణ్ , విజయ్ కుమార్ సిబ్బంది నరేష్ మరియు ఉపసర్పంచ్ ఆర్య రవీందర్ మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# అర్జీలను పెండింగ్ లో తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అస్తిత్వ పోరాటం ఓ నాటకం

## - ఎం ఆర్ శ్రీనివాసరావు

- సికింద్రాబాద్ ను భక్షించింది ఎవరో ప్రజలకు తెలుసు
- సికింద్రాబాద్ ప్రజాప్రతినిధులుగా సేవకంటే, సంపాదించుకుందే ఎక్కువ
- రాజకీయ పబ్బం కోసమే సికింద్రాబాద్ అస్తిత్వం అంటూ కపటాలు
- గ్రేటర్ హైదరాబాద్ ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది రేవంత్ రెడ్డి మాత్రమే
- ప్రభుత్వ లీజు ల్యాండ్ భూములపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ చేపించాలి



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ అస్తిత్వం తొలగిస్తున్నారంటూ మాజీ మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై ఎంఆర్ శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు. "అస్తిత్వం అంటే ఏమిటో కూడా తెలియకుండా బీఆరఎవతీతీచస్ పార్టీ నాయకులు రాజకీయ ఉనికి కోసం నాటకాలు ఆడుతున్నారు" అంటూ ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సికింద్రాబాద్ నగరం చరిత్ర, సంస్కృతి, ప్రజల జీవన విధానం మీద ఎలాంటి అవగాహన లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే అస్తిత్వం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎంఆర్ శ్రీనివాసరావు మండిపడ్డారు. అస్తిత్వం తొలగిపోతుందంటూ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నవారే గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు సికింద్రాబాద్ అభివృద్ధిని విస్మరించారు" అని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రుల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉండడంతోపాటు వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని, ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక అస్తిత్వం అనే పదాన్ని ఆయుధంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. సికింద్రాబాద్ ప్రజలకు కావాల్సింది రాజకీయ డ్రామాలు కాదని, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, పారదర్శక పాలన అని స్పష్టం చేశారు. బీఆరఎవతీతీచస్ పార్టీ నాయకులు నిజంగా సికింద్రాబాద్ అస్తిత్వం గురించి ఆలోచిస్తే గత పాలనలో మీరు చేసిన బాధ్యతారాహిత్యానికి, నిర్లక్ష్యానికి సమాధానం చెప్పాలని కోరారు. కెసిఆర్, కేటీఆర్ ముందు మీ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రజలను మభ్యపెట్టే వ్యాఖ్యలు మానుకోవాలని మీ పాలనలో సికింద్రాబాద్ ఎంతో నష్టపోయిందని అభివృద్ధి అనే మాటకు చాలా దూరమైందని ఎంఆర్ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో కోట్ల విలువచేసే లీజ్ ల్యాండ్ భూములు (ప్రభుత్వ భూములు) మీ హయాంలో కనుమరుగైనయని అప్పుడు గుర్తుకు రాలేదా అస్తిత్వం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని గుర్తించి దానిని ఎలా తప్పించాలో అర్థం కాక ప్రజల సేవ మరిచిపోయి కేవలం సబ్జెక్టు లేని అస్తిత్వం అనే పదాన్ని పట్టుకొని రగడ చేయడాని ప్రజలు గమనిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి ప్రభుత్వ లీజ్ ల్యాండ్ భూములపై విచారణ చేపిస్తే ఎవరు సికింద్రాబాద్ ను దోచుకున్నారో ప్రజలకు తెలుస్తుంది అన్నారు. సికింద్రాబాద్ ప్రజలు మాటలకే కాదు, పనులకు మాత్రమే విలువ ఇస్తారని అస్తిత్వం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఎం ఆర్ హెచ్చరించారు.

# 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన

## - కీరవాణిని అభినందించిన బండి సంజయ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్? కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్?లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు. ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్?కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పార్టీ అభ్యర్థి వద్దు..

# ఇండిపెండెంట్ అభ్యర్థి ముద్దు

- రాబోయే ఎన్నికల్లో సేవ చేయడానికి ఇండిపెండెంట్ గా యువకులు రెడీ
- పార్టీల నాయకులను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- అవసరానికి జై కొట్టించుకుంటారు, పోటీ చేస్తామంటే పార్టీ టికెట్ ఇవ్వం అంటారు
- నమ్మిన పార్టీ సిద్ధాంతాలకు ఎగనామం పెడుతున్న పార్టీల ప్రముఖ నాయకులే
- జనం మారాలి, అభివృద్ధి జరగాలంటే ఇండిపెండెంట్ అభ్యర్థినే గెలిపించాలి
- పార్టీ జెండా మోసిన నాయకులను వదిలేసి, పారాషూట్లకు టికెట్లు ఇచ్చే నేటి నాయకులు



( వెంపటి విజయ్ కుమార్ - ప్రశ్న న్యూస్)

పార్టీలో జెండా మోస్తు, పార్టీ నాయకుని ఎదుగుదలకు ముందుండి నడిపిస్తూ ఏ కార్యక్రమమైనా తన భుజాన వేసుకుని కార్యకర్త రాత్రనకా పగలనకా కష్టపడుతూ పార్టీ నాయకునికి, పార్టీకి ప్రజల్లో గుర్తింపు తెచ్చే విధంగా పార్టీ గురించి ప్రచారం చేసే కార్యకర్తలకు, ఎన్నికలు వచ్చే సమయానికి నాయకులకు కార్యకర్తలు కనపడరు. డబ్బు ఎరవేసి కొత్తగా పార్టీలోకి వచ్చే నాయకులు మాత్రమే కనపడతారని డబ్బు, కారు, హోదా ఉన్న నాయకుడు ఉంటే చాలు అన్నట్లు రాజకీయ విలువలను ముఖ్య నాయకులు పాటించడం లేదు. పార్టీ జెండా మోస్తూ పార్టీకి కష్టకాలంలో అండగా, నమ్ముకుని ఉండే నాయకులకు కాదని ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులకు పార్టీ టికెట్లు ఇచ్చే పార్టీల ముఖ్య నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పాలంటే ఇండిపెండెంట్ అభ్యర్థులను గెలిపించాలి. ప్రజలతో మమేకమై పేరు సంపాదించుకున్న నాయకులు పార్టీ గుర్తుతో కాకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటారు. వాళ్లకు ప్రజలలో మంచి ఆదరణ లభిస్తుందని అలా చేయడం వల్ల పార్టీకి కార్యకర్త దూరం అయితే పార్టీ పతనం అవుతుందని భయం ఏర్పడుతుంది. పార్టీని నమ్ముకున్న వాళ్లకు కాక వేరే వాళ్లకు టికెట్లు అమ్ముకునే సాంప్రదాయం రాజకీయ పార్టీలలో జోరుగా కొనసాగుతుందని అందుకే రానున్న ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసే నాయకులకే ప్రజలు ఓట్లు వేయాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. పార్టీ గుర్తుల పై గెలిచిన నాయకులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న ప్రజల సమస్యలను అసలు పాటించుకోవడం లేదు. స్వతంత్ర అభ్యర్థులను గెలిపిస్తే పార్టీ నాయకులకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని, ఒక పార్టీ జెండా పై గెలిచాక ఇంకో పార్టీలో చేరే నాయకులుకు కూడా గట్టిగా బుద్ధి చెప్పాలని, అలాంటి నాయకులను ఏ పార్టీ జెండాపై గెలిచావో ఆ పార్టీకి రాజీనామా చేసి మరో పార్టీ కండువా కప్పుకోమని ప్రజలు చెప్పే సమయం ఆసన్నమైంది. పార్టీలకతీతంగా ప్రజలు మమేకమై నాయకులకు బుద్ధి చెప్పాలని, పార్టీ నాయకులైన ఒక పార్టీ జెండాపై గెలిచాక మరో పార్టీలకు చేర్చుకునేటప్పుడు ఆ పార్టీకి, పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలిచాకనే అలాంటి నాయకులను పార్టీలో చేర్చుకోవాలి, అప్పుడే రాజకీయ విలువలు ఉంటాయి. పార్టీ పేరుతో ఆర్థికంగా రాజకీయంగా ఎదిగిన తరువాత పార్టీ మారే నీచ నాయకుల కంటే ఇండిపెండెంట్ గా పోటీ చేసిన వాళ్ళను గెలిపించి పార్టీలకు గట్టిగా బుద్ధి చెప్పాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గుర్తులపై పోటీ చేసే నాయకులకు ఓటమితో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని, ఇండిపెండెంట్ అభ్యర్థులను గెలిపిస్తే పార్టీలకతీతంగా అభివృద్ధి జరుగుతుందని స్వతంత్ర అభ్యర్థులు కోరుతున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసేందుకు స్వతంత్ర అభ్యర్థులు రెడీ అవుతున్నారని పార్టీలకతీతంగా నాయకులను గెలిపించుకునే బాధ్యత ప్రజల పైననే ఉంది.

## హరీశ్ రావును రేవంత్ రెడ్డి

# ఎదుర్కోలేక కక్ష సాధింపు


## - సిట్ నోటీసులపై కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆరఎవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. హరీశ్ రావును ఎదుర్కోలేక ఆయనపై తప్పుడు కేసులు పెట్టి నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండాగా మారిపోయిందని ఆయన విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందని, ఆ కేసును కొట్టివేసిందని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతోనే ఫోన్ ట్యాపింగ్ కేసు డ్రామా ముగిసిపోయిందని, అయినప్పటికీ మళ్లీ హరీశ్ రావుకు నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ స్థాయికి దిగజారిందో అర్థమవుతోందని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే, దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించే 'డైవర్షన్ పాలిటిక్స్'కు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజల కష్టాల్లో తోడున్న నాయకుడని ఆయన కొనియాడారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కానీ, క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడటంలో కానీ ఆయన చూపిస్తున్న చొరవను చూసి రేవంత్ రెడ్డికి వణుకు పుడుతోందని ఆయన అన్నారు. అందుకే రాజకీయంగా ఎదుర్కోలేక, ఇలాంటి తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు. గత 24 నెలలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఈ దారుణమైన పాలనను నిలదీస్తున్నందుకే హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తమకు చట్టంపై, న్యాయస్థానాలపై పూర్తి గౌరవం ఉందని, అందుకే ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. కానీ విచారణల పేరుతో, నోటీసులతో ప్రతిపక్ష గొంతు నొక్కాలని భావిస్తే అది భ్రమే అవుతుందని అన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా, ఎన్ని వేధింపులకు గురిచేసినా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని, అడుగడుగునా ప్రశ్నిస్తుంటామని అన్నారు. ఇలాంటి చౌకబారు బెదిరింపులకు తమ పార్టీ భయపడదని ఆయన స్పష్టం చేశారు.

## భారత వ్యతిరేక ప్రచారం కోసం

# సినీ రంగాన్ని వాడుకుంటున్న పాక్!



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేసేందుకు, రాజకీయ లక్ష్యాల సాధనకు పాకిస్థాన్ తన సినిమా రంగాన్ని ఒక సాధనంగా వాడుకుంటోందని సోమవారం ఒక నివేదిక వెల్లడించింది. కళలు, మతాన్ని ప్రభుత్వ ప్రచారానికి ఆయుధాలుగా మార్చుతూ, పవిత్ర స్థలాల గౌరవాన్ని దెబ్బతీస్తోందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు.'ఖల్సా వోక్స్' తన నివేదికలో ఈ అంశాన్ని వివరంగా ప్రస్తావించింది. భారత్?లో ఖలిస్థాన్?ను ప్రోత్సహించే సినిమాలు లేదా పాటలు రూపొందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొందరు పాకిస్థాన్‌కు వెళ్లి ఎలాంటి ఆంక్షలు లేకుండా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారని పేర్కొంది. అక్కడ రూపొందించిన కంటెంట్‌ను సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తున్నారని తెలిపింది.పాకిస్థాన్ తన దేశీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే భారత్ వ్యతిరేక కథనాన్ని నమ్ముకుంటోందని నివేదిక పేర్కొంది. ఒకవైపు భారత్, పంజాబ్ రాష్ట్రం ఆర్థిక వృద్ధి, సంస్కరణలతో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంటే, మరోవైపు పాకిస్థాన్ పంజాబ్ అవినీతి, దుష్పరిపాలనలో కూరుకుపోయిందని వివరించింది. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం మద్దతిస్తున్న మీడియా, యూట్యూబర్లు, ఫిల్మ్ మేకర్లను రంగంలోకి దించుతోందని ఆరోపించింది. ముఖ్యంగా, గురునానక్ దేవ్ జీ జన్మస్థలమైన నన్కానా సాహిబ్ వంటి పవిత్ర సిక్కు క్షేత్రాలలో సినిమాలు చిత్రీకరించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిని సిక్కు మత పెద్దలు 'బీద్బీ' (అపవిత్రం చేయడం)గా అభివర్ణిస్తున్నారు. గురుద్వారాలు కేవలం ఆధ్యాత్మిక సాధనకు, నిస్వార్థ సేవకు మాత్రమేనని, వాణిజ్య లేదా రాజకీయ ప్రయోజనాలకు వాటిని వాడుకోవడం మత సూత్రాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేస్తున్నారు. డబ్బు, గుర్తింపు కోసం కొందరు వ్యక్తులు మత పవిత్రతను, సమాజ గౌరవాన్ని పణంగా పెట్టడం ఆందోళన కలిగిస్తోందని నివేదిక పేర్కొంది.

## చిన్న వార్త పత్రికలను తెలంగాణ ప్రభుత్వమే

# ఆదుకోవాలి:సుందర్ కల్లూరి

- తెలంగాణ ప్రభుత్వానికి చిన్న వార్తపత్రికలంటే చిన్నచూపెందుకులి
- చిన్న వార్త పత్రికలకు ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు, ప్రభుత్వ ప్రకటనలు(గవర్నమెంట్ అడ్స్) అక్రెడిటేషన్?లు ఇవ్వాలి
- పేపర్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలి
- తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కల్లూరి సుందర్ డిమాండ్




హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ప్రింట్ మీడియా సంక్షోభం, డిజిటల్ మీడియా పోటీ, పేపర్ ధరలు పెరగడం వల్ల చిన్న వార్త పత్రికలు కష్టాల్లో ఉన్నాయంటూ వాటిని పూర్తిగా ప్రభుత్వమే ఆదుకోవాలంటూ తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం(టీ జె ఎస్ ఎస్) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీ జె ఎస్ ఎస్ ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి మాట్లాడుతూ చిన్న పత్రికలు స్థానిక సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతాయన్నారు. గ్రామీణ సమస్యలు, ప్రజలకు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. స్థానిక వ్యాపారాలకు చవకైన ప్రకటనలు అందించి ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని, పెద్ద మీడియా చూడని గ్రామీణ సమస్యలను ముందుగా బయటపెడతాయని అలాంటి చిన్న వార్తపత్రికలను తెలంగాణ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చిన్న వార్త పత్రికలను, ప్రభుత్వ ప్రకటనలు (గవర్నమెంట్ అడ్స్), అక్రెడిటేషన్‌లు, ప్రెస్ క్లబ్ సభ్యత్వాల ద్వారా ఆదుకోవాలని, పేపర్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలని సుందర్ కల్లూరి డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588